VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H 203

విశాలాంధ్ర

702678

సంపుటి 17. సంచిక 268] విజయవాడ 8—1—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	....	రు. 12-75
నెలకు	రు. 3-75	....	రు. 4-25

ముఖ్య వైద్య ప్రకటన

బుద్ధులు, వారీజములకు ఆయుర్వేద మూలికల 3 రకాల ప్రభావంతో, నపుంసకత్వంనకు 80 మాత్రలతో ఆ నెలకు 1 పూట మందుతో విజయవంతమైన అనుభవ అద్భుత చికిత్స చేయువారు

డా॥ యస్ కె వలి, R.A.M.P., L.M.S-H., & A.M.I.H.

రూరల్ డిస్పెన్సరీ గానుగపెంట (పోస్టు) కడప జిల్లా.

హైద్రాబాద్‌లో ప్రధాని ఇందిరాగాంధీకి నల్లజెండాల ప్రదర్శన

పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కూలద్రోసిన నియంతృత్వ చర్యకు నిరసన

ప్రదర్శకులపై పోలీసులచే తీవ్రమైన లాఠీచార్జి: ప్రముఖులతోసహా 24 మంది అరెస్టు

కాంగ్రెస్ సభల సందర్భంలో నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రతిపక్షాల అసమ్మతి ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 7

బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని గవర్నర్ చర్యద్వారా నియంతృత్వంగా కూలద్రోసి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసినందుకు సమ్మతిగా కమ్యూనిస్టు, మార్క్సిస్టు ఎస్.ఎస్.పి. పి. యస్. పి. రిపబ్లికన్, ముజ్లిస్ పక్షాలవారు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి నల్లజండాలతో స్వాగతం యిచ్చారు.

బేగంపేట విమానాశ్రయం నుండి ప్రధాని రాజభవన్‌కు వెడుతూండగా లక్డికాపూల్ వద్ద 500 మంది జరిపినఈ ప్రదర్శనపై పోలీసులు తీవ్రంగా లాఠీచార్జీ జరిపారు 24 మందిని అరెస్టుచేశారు

పి. సి. ఘోష్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలనీ, ఆహార ధాన్యాల అధికధరలు తగ్గించాలనీ, ఆధిక పన్నులుతగ్గించాలని, ఉరూపు చట్టరీత్యా సహాధికార భాషహోదా యివ్వాలనీ ప్రదర్శకులు నినాదాలు యిచ్చారు.

ప్రధాని ఇందిరాగాంధీ యిక్కడి బేగంపేట విమానాశ్రయంనుండి రాజభవన్‌కు వెడుతుండగా లకిడీకాపూల్ వద్ద నేటి మధ్యాహ్నం సుమారు 500 మంది ప్రదర్శకులు నల్లజెండాలతో స్వాగతం యిచ్చారు.

ప్రముఖ ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు మక్దూం మొహియుద్దీన్, ఎం. ఎల్. సి. (క). సలాఉద్దీన్ ఒవైసీ. ఎం. ఎల్. ఎ (ముజ్లిస్), దేవేంద్రగోస్వామి, యస్ కాంతమూర్తి (మా), జె. వెంకటేశం, (పి.ఎస్.పి) ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ప్రధాని కారు నాలుగు రోడ్ల కూలిస్థలానికి రాగానే ప్రదర్శకులు నల్లజెండాలతో నినాదాలు యిస్తూ ముందుకునడిచారు. ప్రధాని కారు ముందుకు తోసుకురావడంతో మక్దూం కళ్ళకోడు క్రిందపడి గాయపడింది. ఒక సమిషంపేపు కారు ఆగిపోయింది.

నాయకులు మక్దూం మొహియుద్దీన్, సలాఉద్దీన్, గోస్వామి, కాంతమూర్తి జె వెంకటేశం, యస్. నరసింహారెడ్డి (యస్. యస్ పి)లతో సహా 24 మందిని ప్రదర్శకులను పోలీసులు అరెస్టుచేశారు.

రేపు ఉదయం వారిని మేజిస్ట్రేటుకోర్టు ముందు హాజరుపరుస్తారు.

ప్రదర్శకులను పోలీస్ వాన్‌లో తీసుకు వెడుతుండగా వచ్చినజనం పట్ల సంతోషం వ్యక్తంచేసినందుకు చాలమంది ప్రజలపై పోలీసులు లాఠీచార్జి చేశారు.

ప్రధానికి నల్లజెండాలతో స్వాగతం యివ్వడానికి కాంగ్రెసు వారెవ్వరూ అక్కడికి రాలేదు పోలీసులు మాత్రం హాజరయ్యారు

పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని రద్దుచేసి నందుకు, పెరుగుతున్న ధరలకు ఉద్యోగులు వేతనాలకు డబ్బు బత్తం చేయనందుకు నిరసనగా అఖిలపక్ష కార్యాచరణ సమితి యీ ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

సాంతకోత్సవంలో నల్లగొడుగు స్వస్తి

నాగపూర్ విశ్వవిద్యాలయంలో

నాగపూర్ జనవరి 7

నాగపూర్ విశ్వవిద్యాలయ 40 వ స్నాతకోత్సవంలో బ్రిటిష్ సంప్రదాయమైన నల్లగొడుగు, నల్లటోపీ ధరించే పద్ధతికి స్వస్తి చెప్పాలని విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

చక్రాలూడిన బండి!



71 వ కాంగ్రెస్ సభ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప హైదరాబాద్ చేరారు. —వార్త శంకర్ పీక్లి

'అభివృద్ధి నిరోధక నాయకులను సవాలుచేస్తాం'

సోషలిస్టు ఫోరం నాయకుల ప్రకటన

హైదరాబాదు, జనవరి 7

"కార్యవర్గానికి జరిపే ఎన్నికలలో మేము పోటీ చేస్తాం. అభివృద్ధి నిరోధక నాయకుల నియంతృత్వ ధోరణిని సవాలు చేస్తాం. ఒకవేళ మేము ఓడిపోతే కోల్పోయేది ఏమీలేదు." అని కాంగ్రెస్ మహాసభలు ప్రారంభం కానున్న సందర్భంగా కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం తరపున శ్రీ మోహన్‌హరియా (యం.పి) డిల్లీలో అన్నారు.

నేడు జరిగిన వర్తికా గోష్ఠిలో ఆయనతోబాటు శ్రీయుతులు మాలీయా. ఆర్. కె పిట్టా (ఎం. పి) శ్రీ టూవజ్ (ఎం. పి). దానప్ప (ఎం. పి). రామవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేట్ చేయబడిన కార్యవర్గ పక్షంలో తొలిదఫాగా 50 శాతం మంది 50 సంవత్సరాలు వయస్సుకు లోబడినవారు, సోషలిస్టు కార్యక్రమాన్ని అమోదించినవారు వుండాలి. ఈ విషయంలో కాంగ్రెసు అధ్యక్షుడు ప్రధాన మంత్రి తలనుకో బోతున్నారని చెప్పారు.

సమిష్టి నమూనాలపై యితర పార్టీలతోను వ్యక్తులతోనూ. సహకరిస్తాయనీ. కాంగ్రెసు క్రమశిక్షణను తాముఎప్పుడూ ఉల్లంఘించ మనీ ధైర్యంగా ప్రకటించారు. ఒక్క కాంగ్రెసునే సోషలిజానికి అనువైన సంస్థగా రూపొందించవచ్చునని వారుపేర్కొన్నారు.

అన్ని ప్రతిపక్షపార్టీలు ప్రజలకు నాయకత్వం వహించి నడపటంలో తీవ్రంగా విఫలమయ్యాయని వారు చెప్పుకున్నారు.

కాంగ్రెసులోని అతివాద శక్తులు అభివృద్ధి చెందుతున్నాయనీ. ప్రభుత్వ విధానాలపైన వాటి పలుకుబడి పెద్దగా కలదనీ వారు ప్రకటించారు.

కాంగ్రెసు సాధారణసభ్యులు కార్యకర్తలు మంచివారనీ, వారు సోషలిస్టులు. నమూనా

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ పి. బాపిరాజు భూరి విరాళం

తణుకు తాలూకా పార్టీకి రు. 5 వేలు నిధి సమర్పణ

తణుకు జనవరి 6

తణుకు తాలూకా తూర్పు విప్పర్రు గ్రామ వాస్తవ్యులు శ్రీ పద్మిపులును బాపిరాజు కమ్యూనిస్టు పార్టీ నిధికి రు. 5 వేలు సమర్పించారు.

లక్ష రూపాయల నిధి సేకరణకై ఎర్పడిన గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ మొత్తం స్వీకరించబడింది

కె. ఎల్. మహేంద్ర ప్రకటన

అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ కె. ఎల్. మహేంద్ర నల్లజండాల ప్రదర్శన గురించి ఒక ప్రకటన చేస్తూ. ప్రదర్శకులు నల్లజండాలను ప్రదర్శించకూడా నినాదాలు యివ్వడం ప్రారంభించేవరకి పోలీసులు తీవ్రంగా లాఠీచార్జి జరిపారని అన్నారు. ప్రదర్శన శాంతియుతంగానే జరిగిందనీ. కాంగ్రెస్ విధానాలపట్ల ప్రజల ఆగ్రహాన్ని తెలియజేయడానికి ఇది జరిపారనీ అన్నారు.

తొలి వార్తలు

హైదరాబాదు జనవరి 7

కాంగ్రెస్ మహాసభలలో పాల్గొనే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ఆమె వెంట ఉపప్రధాని శ్రీ మూర్తీదేశాయి, ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, మాజీ ఆహారమంత్రి శ్రీ సుబ్రమణ్యం వున్నారు.

బేగంపేట విమానాశ్రయంలో ఆమెకు గవర్నరు శ్రీ ఎట్టంతాయి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చిన్నారెడ్డి తదితర కేంద్ర,రాష్ట్ర మంత్రులు స్వాగతంఇచ్చారు.

ఇందిరా గాంధీ రాకకు తరువాత కొద్ది సేపటిలోనే హోమ్ మంత్రి శ్రీ దాదా సాహెబ్ కాలేల్కర్, రక్షణ మంత్రి శ్రీ దినేష్ సింగ్‌లు ఒక ఐ. ఎ. ఎఫ్ విమానంలో ఇక్కడకు వచ్చారు.

శ్రీ కె. ఆర్. అమోన్ తనిరశన దీక్ష ఉద్దేశాన్ని విరమించుకొని ప్రధాన కార్యదర్శికి అలాగేనని తెలియ జేసినందుకు సంయుక్త కార్యాచరణ సమితి ఆశ్చర్యం వెలిబుచ్చింది. నిర్ణయాత్మకమైన ఐక్య పోరాటంవల్ల మాత్రమే లాభంకలుగుతుందనే సత్యమాన్ని దృఢపరచేయడానికి యీ పనిని ఒక్కటే చేశాడు. సమిష్టి శ్రేయస్సు కోసం భవిష్యత్తులో జరగనున్న పోరాటంలో సర్వస్వంగా పాల్గొనవలసిందిగా అన్ని వర్గాల ఉద్యోగులకు సంయుక్త కార్యాచరణసమితి యీ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

పోరాటాన్ని తీవ్రతరంచెయ్యడానికి తొలిదశగా జనవరి 9 న హైదరాబాదులో బ్రహ్మాండమైన ప్రదర్శన జరుగుతుంది తర్వాత జనవరి 24 న ఒక రోజు నిరసన సమ్మె జరుపబడుతాయని అఖిలపక్ష కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం ప్రకటించింది.

ఉద్యోగులంతా పోరాట కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం సమస్యపై రాష్ట్రప్రభుత్వం ఏకపక్షంగా చేసిన నిర్ణయాన్ని నేటిక్కడ జరిగిన సంయుక్త కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం సమీక్షించి తన తీవ్ర నిరసనను తెలియజేసింది సమస్యపై ఈఏకపక్ష నిర్ణయంద్వారా రాష్ట్రంలోని సుమారు 4 లక్షల ఉద్యోగులను మోసపుచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వం అనుసరించిన యీ వైఖరి ప్రమాదకరం ఎవి చేస్తున్న ఎంతూలకు. సంస్థలను ఆదుకోవడంలో సహాయం అని తెలియజేశారు.

అఖిలపక్ష కార్యాచరణ సమితి

కరువుభత్యం పై ఏకపక్ష నిర్ణయానికి నిరసనగా

హైదరాబాద్ జనవరి 7

కరువుభత్యం సమస్యపై ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం సాగింప బడుతుందనీ తొలిదశగా జనవరి 9 న బ్రహ్మాండమైన ప్రదర్శన. జనవరి 24 నిరసనగా సమ్మె జరప బడతాయని అఖిలపక్ష కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం ప్రకటించింది.

ఉద్యోగులంతా పోరాట కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంపుదలపై రాష్ట్రప్రభుత్వం ఏకపక్షంగా చేసిన నిర్ణయాన్ని నేటిక్కడ జరిగిన సంయుక్త కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం సమీక్షించి తన తీవ్ర నిరసనను తెలియజేసింది సమస్యపై ఈఏకపక్ష నిర్ణయంద్వారా రాష్ట్రంలోని సుమారు 4 లక్షల ఉద్యోగులను మోసపుచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వం అనుసరించిన యీ వైఖరి ప్రమాదకరం ఎవి చేస్తున్న ఎంతూలకు. సంస్థలను ఆదుకోవడంలో సహాయం అని తెలియజేశారు.

కాంగ్రెస్ హాలులో సగ్గు సత్కారాలు

— రేయాలు 2-వ పేజీలో

జనవరి 9 న యస్. జి. వో. ల ప్రదర్శన: 24 వ తేదీన సమ్మె

కరువుభత్యం పై ఏకపక్ష నిర్ణయానికి నిరసనగా

అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపు

హైదరాబాద్ జనవరి 7

కరువుభత్యం సమస్యపై ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం సాగింప బడుతుందనీ తొలిదశగా జనవరి 9 న బ్రహ్మాండమైన ప్రదర్శన. జనవరి 24 నిరసనగా సమ్మె జరప బడతాయని అఖిలపక్ష కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం ప్రకటించింది.

ఉద్యోగులంతా పోరాట కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంపుదలపై రాష్ట్రప్రభుత్వం ఏకపక్షంగా చేసిన నిర్ణయాన్ని నేటిక్కడ జరిగిన సంయుక్త కార్యాచరణ సమితి అత్యవసర సమావేశం సమీక్షించి తన తీవ్ర నిరసనను తెలియజేసింది సమస్యపై ఈఏకపక్ష నిర్ణయంద్వారా రాష్ట్రంలోని సుమారు 4 లక్షల ఉద్యోగులను మోసపుచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వం అనుసరించిన యీ వైఖరి ప్రమాదకరం ఎవి చేస్తున్న ఎంతూలకు. సంస్థలను ఆదుకోవడంలో సహాయం అని తెలియజేశారు.

అడిస్ అబాబాలో హంఫ్రీకి చుక్కెదురు

అడిస్ అబాబా జనవరి 6

అమెరికన్ ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ తన అడిస్ అబాబా విశ్వవిద్యాలయ సందర్శనను విద్యార్థుల ప్రదర్శనలవల్ల రద్దు చేసుకోవాల్సి వచ్చింది.

వియత్నాం యుద్ధ వ్యతిరేక బానర్లు చేబూని వందలాది విద్యార్థులు విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రదర్శనలు జరిపారు. జాన్సన్ దిష్టిబొమ్మను విద్యార్థి ప్రదర్శకులు తగులబెట్టారు.

ప్రదర్శకులు నగరంలో ప్రవేశించకుండా అడ్డుకొనుటకు సైనికులను రంగంలోకి

(మిగతా 2 వ పేజీలో)

అభివృద్ధి నిరోధక శక్తుల సవాలు ఎదుర్కోడానికి వామపక్ష ఐక్యత

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన జరిగిన గోష్ఠిలో డా॥ గ్యాన్‌చంద్ ప్రసంగం

హైదరాబాదు, జనవరి 6

"భారత జాతీయ జీవనంలో అడుగడుగునా విపరీతంగా పెరిగిపోతున్న అమెరికా జోక్యాన్ని, బాగా బలం పుంజుకుంటున్న అభివృద్ధి నిరోధక శక్తుల సవాలును ఎదుర్కోడానికి పటిష్టవంతమైన అతివాదశక్తుల ఐక్యత ప్రస్తుత జాతీయ రాజకీయ పరిస్థితులో తక్షణావసరమని" సుప్రసిద్ధ అర్థిక శాస్త్రవేత్త డాక్టర్ గ్యాన్‌చంద్ స్పష్టీకరించారు.

నిన్నటిరోజు మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన జరిగిన గోష్ఠిలో అతివాద శక్తుల ఐక్యతావశ్యకతనూ పాదక బాధకాలపై డాక్టర్ గ్యాన్‌చంద్ ప్రసంగించారు సొసైటీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ సీన్ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

అమెరికా ఒత్తిడి పరిణామంగా జరిగిన రూపాయి విలువ తగ్గింపు, అడుపులేకుండా పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం, పుంజుకుంటున్న అభివృద్ధినిరోధకులంతా మన ఆర్థికవ్యవస్థ విషయంలో వత్తిడులకు లొంగిపోతూంది. ద్రవ్యోల్బణాన్ని అరికడతామని పెద్దగా కబుర్లు చెబుతున్నప్పటికీ ద్రవ్యోల్బణ వ్యతిరేక ఆర్థిక విధానాలు స్వతంత్రం వచ్చి 20 సంవత్సరాలు అయినా, ఆ విషయాన్నే పట్టించుకోడంలేదు. ఈ పరిస్థితుల కారణంగానే మన దేశంలోని బడా వ్యాపారులకు, ప్రభుత్వ నిరంకుశోద్యోగులకు, కుహనా రాజకీయ వాదులకు ప్రజల అభివృద్ధి నిరోధకులు సంతోష ప్రోత్సాహాలు యిస్తు తమ అభివృద్ధి నిరోధక విధానాలను కొనసాగిస్తున్నారు.

అధికారాన్ని చేజిక్కించుకోడానికి కాంగ్రెసు యత్నాలు

త్వరలోనే యిక్కడ జరగనున్న కాంగ్రెసుపై మేలాలు కాంగ్రెసు. అభివృద్ధి నిరోధక విధానాలవైపు మొగ్గుచున్నట్లు. అన్ని విధాలా అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోడానికి ప్రయత్నించనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెసులోని యువకులు కొంతమంది

(మిగతా 2 వ పేజీలో)



విజయవాడలో హిందీ చిత్రాల ప్రదర్శన పునఃప్రారంభం

ఇటీవల హిందీ భాషా వ్యతిరేకోద్యమ సందర్భములో స్థానిక కళాశాల విద్యార్థుల ఆందోళన వలనమూ హింసా చిత్ర ప్రదర్శనలను ఆపుచేయబడిన కారణమున శ్రీ బాజ్‌పేయీ గారు (నవరంగ్ థియేటర్), శ్రీ చెరుకూరి రామచంద్రరావుగారు (మధుకలా మందిరం), శ్రీ వినాయకరావుగారు (శేషమహల్)లు స్థానిక కళాశాల విద్యార్థులను అభ్యర్థన, కార్యదర్శులతోనూ, యితర పక్షులతోనూ సంప్రదింపులు జరిపి వారి పూర్తి అంగీకారముపై పట్టణములో నిన్నటినుండి యథావకారముగా హిందీ చిత్రములు ప్రదర్శింపబడుచున్నవని తెలుపుటకు సంతసించుచున్నాము

విజయవాడ, 6-1-1968.

ఇట్లు, విజయవాడ ఎగ్జిబిటర్స్ యూనియన్

విశాలాంధ్ర

సంక్రాంతి ప్రత్యేక సంచిక

జనవరి 14 సంక్రాంతి పండుగ సందర్భంగా

'విశాలాంధ్ర'

ప్రత్యేక సంచికగా ఆకర్షణీయంగా వెలువడుతుంది.

వ్యాపారస్తులకు తమ వ్యాపారాభివృద్ధికి యీ ప్రత్యేక సంచిక దివ్యమైనది

ఎప్పటి మాదిరి ప్రకటన కర్తలు యీ ప్రత్యేక సంచికను సహకారాన్నందించగలరని నమ్ముతున్నాం.

పాఠకులు, ఏజెంట్లు తమ తమ కాపీలు ముందుగా రిజర్వు చేసుకోగోర్తాం.

— మేనేజరు

విశాలాంధ్ర

1968, జనవరి 8 సోమవారం

ఉత్తరప్రదేశ్ ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామా

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నుండి కమ్యూనిస్టు మంత్రులు ఏ కారణం వలన వైదొలగవలసివచ్చిందో చివరకు ఎస్. ఎస్. పి మంత్రులు కూడా అదే కారణం వలన రాజీనామా యివ్వకతప్పలేదు

అంగీకృత కనీస కార్యక్రమాన్ని అమలుపరచడంలో చరణ్ సింగ్ ప్రభుత్వం విఫలమైంది. సంయుక్త విధాయక్‌దళ్‌లోని జన సంఘ్ ఈ కనీస కార్యక్రమాన్ని ఎక్కడికక్కడ తూట్లు పొడవడానికి తయారైంది. శాసనసభలో తన బలాన్ని అవకాశంగా తీసుకొని, తన పక్షాన్ని బలపరచుకోవడమేగాక, మతవాద, మితవాద శక్తులను బలపరచడానికి తయారైంది.

రాష్ట్రంలో ఆహారధాన్యాల దొంగ వర్తకాన్ని, అక్రమ నిల్వలను అరికట్టడానికి కఠినచర్యలు తీసుకోవాలనీ భూమిశిస్తు తగ్గించాలనీ, డిటెయిన్ చేయబడిన ఎన్. జి వో నాయకులను విడుదలచేయాలనీ కమ్యూనిస్టు, యస్. యస్ పి. లు ప్రధానంగా కోరాయి. వ్యవసాయ కార్మికులకు హరిజనులకు బంజరు భూముల పంపకం కార్యక్రమం అమలు జరపాలని కోరాయి కాని ప్రజల ప్రయోజనాలకు అనుగుణ్యమైన ఈ కోర్కెలను, జనసంఘ్, వారి కనుసన్నలలో నడుస్తున్న చరణ్‌సింగ్ అమలుజరుప నిరాకరించారు.

అంతేకాక కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో జరిగినట్లే నిరంకుశోద్యోగ బృందంపై ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఆధారపడటం, ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలపై ప్రభుత్వ నిర్బంధ కాండ ప్రయోగించడం మొదలుపెట్టారు.

జనసంఘీయులు అన్ని ప్రభుత్వ కమిటీలను తమ పక్షం వారితో నింపడం, తాము చరణ్‌సింగ్ కలిసి తమ యిచ్ఛవచ్చిన విధంగా మంత్రివర్గ నిర్ణయాలు చేయడంలో సంయుక్త విధాయక్ దళ్‌లోని కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. మంత్రులు తమ తుదినిర్ణయం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

అంగీకృత కార్యక్రమాన్ని అమలుజేయడానికి తక్షణచర్యలు తీసుకొని పక్షంలో తాము మంత్రివర్గం నుండి వైదొలుగుతామని దుదిహెచ్చరికచేశారు అయితే రాష్ట్రంలో తిరిగికాంగ్రెస్ మంత్రివర్గం రాకుండా చేయడం తమ ధ్యేయంగనుక తాము సంయుక్త విధాయక్ దళ్‌లోనే వుంటామని తెలియజేశారు. అదే సమయంలో ప్రజల కోర్కెలకోసం తమ ఆందోళనా కార్యక్రమాన్ని కొనసాగించుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి, జన అవలంబించిన ఈ వైఖరిని సంయుక్త విధాయక్‌దళ్‌లోని పి ఎస్, పి; రిపబ్లికన్, ఇండిపెండెంటు పక్షాలు కూడా బలపరుస్తున్నారు

కాని జనసంఘ్ వైఖరిలోగాని, చరణ్‌సింగ్ వైఖరిలోగాని పట్టి మార్పు రాకపోవడంవలననే డిసెంబరులో కమ్యూనిస్టులు, మొన్న 5 వ తేదీన ఎస్. ఎస్. పి. మంత్రులు తమ రాజీనామాలను సమర్పించి మంత్రివర్గంనుండి వైదొలిగారు.

శ్రీ చరణ్‌సింగ్ నాయకత్వాన ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే స్థితి నేడిక లేదు

అందుచే ఉత్తరప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలు జరపడం ఒక్కటే మార్గం.

ముఖా ముఖి...

కాంగ్రెస్ మహాసభలకు "పెట్టి పుట్టండహోయ్!"

"గత జన్మలో పెడితే ఈ జన్మలో పుడుతుందని" మన దేశ పెద్దవేళాంతం. అందుకే ఉన్నవాళ్ళను చూసినప్పుడు, "పెట్టిపుట్టారోని అనడం కద్దు.

ఇప్పుడు మన కాంగ్రెస్ నాయకుల అధునిక పెట్టుబడిదారీ వేదాంతం ప్రకారం "ఈ జన్మలో పెడితే వచ్చే జన్మలో కాదు - ఈ జన్మలోనే పుడుతుంది...!

ఈ మాట కాదంటారా! హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభలను అద్దుపెడుతున్న వేలు, లక్షలద్దు ఎక్కడ నుండి ఎవరిదగ్గర నుండి వస్తున్నదోచెప్పండి. చూదాం! జిల్లాల, జిల్లాలోని కంట్రాక్టర్లు, రైస్‌మిల్లర్లు, అక్రమ నిల్వదారులు బ్లాక్ మార్కెట్‌దారులు ఒకటే మిటి? పోటీలమీద పోటీలువరి "కాంగ్రెస్ మహా సభలకు పెద్దడం" లేదంటారా!"

సభలనంతరం వారికి కావలసినంత పుట్టకపోతే ఇలా పెడతారా?

ఢిల్లీ స్థాయిలో కాకాలు, నిర్వాలు దాల్మియాలు, ముంద్రాలు ఎంతో పెట్టారు గనుకనే వారికీనాడు బ్రహ్మాండంగా పుడుతోంది. వడ్డీ లేకుండా కోట్లకొలది రూపాయలు అప్పులు, వందల సంఖ్యలో రైస్‌మిల్లు, పర్మిట్లు వగైరా.

నిర్వా సంస్థలకు దాదాపు రు 200 కోట్ల వరకు అప్పు పెట్టబడ్డదా ఎన్నికలలో కాంగ్రెస్‌కు తిరిగి, లంకాలమీద కాదు కోట్ల మీద ఎన్నికల నిధి కాకా పుడుతున్నాయి! యిప్పుడుచ్చుకోమని వూరికే చెప్పారా పెద్దలు!

అన్నవరిగా కాంగ్రెస్ మహాసభలను హైదరాబాద్‌కు పిలిచారు అందుచేత యావదాంధ్ర మహాజనులు - మహాజనులంటే ప్రజలనాదు ప్రజల దగ్గిర ఏముంది ఇవ్వడానికి?. అంటే కలవారు, పైసా కలవారు, పెట్టిపుట్టినవారు" పెట్టుబడి పెట్టడం హోయ్ అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు!

గుంటూరు ఎ.ఐ.సి.సి. సభలకు పెట్టుబడి పెట్టినవారికి అతరువాత ఎన్నెన్నిరకాలుగా పుట్టేంది.కం.బోలు రేటుకు దొరకని జిందు రేకులతో సహా!

ఇన్నాళ్ళుగా కడెం డాముకు, కె. సి. కెనాల్, నాగార్జునసాగర్ కృష్ణవంతెనకు ఎన్నెన్నో కొట్టుకొనిపోయే ప్రాజెక్టుల కంట్రాక్టులు, రైస్‌మిల్లులు, ఐస్ ఫ్యాక్టరీలు, కో.ఆపరేటివ్ మిల్లు డైరక్టర్ పదవులు, పరిషత్తుల్లో, సమితులలో పదవులు, ఎడువు ఎంపికలు, అప్పులు ఇలా విధంగా ఒకటేమిటి? ఎన్నైనా పెట్టి పుట్టవచ్చు.

ఇది అలనాటి తిలక్ పైసా ఫండు కాదు ఈనాటి "తిలా పాపం తలో పిడికెడు" ఫండ్! అందుచే "పెట్టిపుట్టే మహా జనులారా!" మీద ఏదైనా చేయాలి ప్రజలను యాదేచ్ఛగా కొల్లగొట్టండి! నచుకు దాచిపేయండి! కట్టిపెయ్యండి. కట్టే పరకాలు పరిశీలించి పెట్టండి! నిమ్మాయిలో రాష్ట్ర కలవండి! ధరలు పెంచి పేయండి నీమెంటులో ఇసుక ఎక్కువ పాళ్ళ వేసి ప్రాజెక్టులు, వంతెనలు కట్టండి అని కూలి పోతాయని ఏమీ వందేహించకండి! మీకేం భయంలేదు! మిమ్మల్ని పట్టుకునేవాడు ఎవరూ ఉండరు! అదాయం దాచిపేయండి! బ్లాక్ మనీగా మార్చండి! సువర్ణభారతంలో జరా పని, బ్లాక్‌మనీ దేవుడికి కొండంతడబ్బీలో వేయండి. ఇదిగో ఇలువంటి హైదరాబాద్ పదవకాశం వచ్చినప్పుడు పుణ్యం, పురుషార్థం అన్నీ కలిసి వస్తాయి గనుక పెట్టి పుట్టండహోయ్!"

* * *

కొసమెరుపు:

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా? అని పూర్వపు సామెత. ఇప్పుడు "రాజు, రెడ్డి తలచుకుంటే డబ్బులకు కొదవా" అని హైదరాబాద్ సామెత!

—సాక్షి

చేనేతగుడ్డపై రిబేటు

వారంరోజుల గడువునిస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, జనవరి 6

నిల్వపడిఉన్న చేనేత గుడ్డను తొందరగా అమ్మించేందుకు రిబేటును పునరుద్ధరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ రిబేటు కొంత కాలంవరకు ప్రభుత్వం అపుజేసింది. తత్ఫలితంగా చేనేత నిల్వల అమ్మకం పూర్తిగా మందగించి పోయింది.

రాష్ట్రంలోని ఎపెక్స్, ప్రాథమిక చేనేత సహకార సంఘాలను అమ్మకంపై రిబేటు ప్రభుత్వం చెల్లిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి పరిశ్రమల డైరెక్టర్ తెలియజేశారు. ఈ రిబేటు రేపటినుండి ఒక వారంరోజుల వరకు మాత్రమే అమలులో ఉంటుంది. హైదరాబాద్ ముదానులోని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో అమ్మకంచేసే విజయవాడ హైదరాబాద్ చేనేత సహకార సంస్థలకు మాత్రము 10 శాతం రిబేటును ప్రభుత్వం చెల్లిస్తుంది ఈ సౌకర్యాన్ని అరీకు దారులు పొందుతారు

కోయ్నా ప్రాంతంలో సహాయక కార్యక్రమం

రెండుకోటు ఖర్చుచేసినటు మహారాష్ట్ర ప్రభుత్వ వెల్లడి

బొంబాయి, జనవరి 6

కోయ్నా భూకంపబాధితుల సహాయార్థం తరలో వరకు మహారాష్ట్ర ప్రభుత్వం రెండుకోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసింది. ఇంతవరకు జరిగిన సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రెవిన్యూ మంత్రి తున్నత ప్రభుత్వాధికారులు నేడు ఒక సమావేశంలో సమీక్షించారు. సహాయకార్యక్రమాలపై సమావేశంలో అదనపు నిర్ణయాలను రాష్ట్రమంత్రివర్గం ముందు ఉంచుతారు.

కె. కె. షా విచారం

భూకంప ప్రాంతాన్ని సందర్శించిన కేంద్ర సమాచారమంత్రి శ్రీ కె కె షా "మన ఊహనుమించి ఈ ప్రాంతం నష్టపోయిందని" నేడు ఇక్కడ వెల్లడించారు. భయంకర పరిస్థితి ధైర్యంతో ఎదుర్కొంటున్న ప్రజల పట్టుదలను ఆయన మెచ్చుకున్నారు. తొలుత శ్రీ షా, ఢిల్లీ పట్టణ సమితి అందజేసిన వస్త్ర సహాయాన్ని సతారాజిల్లా కలెక్టరుకు పాటాన్‌లో అందజేశారు.

సాంగ్లీలో జరుగుతుందని అనుకున్న కాంగ్రెస్ మహాసభకూడాను ఆంధ్రప్రదేశ్ నుండి తెప్పించిన 600 బస్తాల బియ్యాన్ని కొయినా భూకంప బాధితులకు అందజేయడం జరిగింది.

మధ్యధరా సముద్రంలో

ఇజ్రాయిల్‌కు నౌకా బలగం ఏర్పాటు

అమెరికా యోచనపై టాస్ విమర్శ

మాస్కో, జనవరి 6

మధ్యధరా సముద్రంలో ఇజ్రాయిల్‌కు నౌకాదళాన్ని వృద్ధిచేసే విషయం రేపు ఎట్లాంటి అమెరికా అధ్యక్షునితో ఇజ్రాయిల్ పదాని జరుపనున్న చుంతనాల్లో ప్రధాన తర్పసీయాంశం అని టాస్ వార్తానంస్థ నేడు వ్యాఖ్యానించింది

ఈ ఇజ్రాయిల్ నౌకాబలగం మధ్యధరా సముద్రంలోని అమెరికాకు చెందిన 6 వ నౌకాదళానికి అనుబంధంగా వుంటుంది దీని ఏర్పాటుద్వారా ప్రధాన అమెరికా నౌకాదళానికి వెనుదిరగాలు యేర్పడుతుంది అని అమెరికావారి వ్యూహం.

సైనికసాయం సంపాదనకోసమే ఇజ్రాయిల్ ప్రధాని అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాలలో పంపెట్టిన పర్యటన అని టాస్ వివరించింది.

అరబ్బురాజ్యాలవల్ల కనబడుతున్న ప్రమాదాన్ని అమెరికా ఇజ్రాయిల్‌ను పెంచి పోషిస్తున్నది. పశ్చిమ ఆసియాలోని తన దమనకాండ వ్యాపారానికి దానిని కావలికుక్కగా వినియోగించుకుంటూ వుంది అని టాస్ వ్యాఖ్యానించింది.

"పాము విషం బంగారం కంటె విలువైనది"

వారణాసి, జనవరి 6

మీకు ఎదైనా ప్రాణహాని దొరికిందా అయితే దాని విషాన్ని జాగ్రత్త చేస్యండి!!! విషం బంగారంకంటె విలువైంది!!!

ప్రభుత్వ విజ్ఞానశాస్త్రవేత్త విషసర్పాల నివుణుడు డాక్టర్ పి. జె. దిమెదాస్ ఎదలో యిచ్చాడు.

కాన్సర్‌లాంటి ప్రాణాపాయ వ్యాధుల చికిత్సలో విషం యొక్క ఉపయోగం నానాటికి పెరుగుతున్నదని ఆయన అన్నాడు.

ఇక్కడ జరుగుతున్న భారత సైన్స్ కాంగ్రెస్‌లో 'పాము-విషం' అన్న విషయంపై ప్రసంగిస్తూ ఆయన ఏదో ఒక నాడు ప్రభుత్వం 'పాముల నియంత్రణ ఉత్తర్వు' జారీ చేయకపోదు. అని వక్కాణించాడు.

గుడివాడలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు మహాసభ సందర్భంలో ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు అరుణ పతాకను ప్రదర్శించిన దృశ్యం.

జోర్డాన్‌పై ఇజ్రాయిల్ భారీ కాల్పులు

బీరూట్, జనవరి 5

జోర్డాన్ నదిమీద గల హుస్సేన్ వంతెనకు ఉత్తరంగా రెండుగంటలపాటు ఇజ్రాయిల్ దళాలతో జరిగిన పోరాటంలో 4 సైనిక శకటాలను నాశనం చేయటం జరిగిందని జోర్డాన్ సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు.

ఈ వంతెనకు ఉత్తరంగా 8 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ భూభాగంపై ఇజ్రాయిల్ దళాలు కాల్పులు జరిపారని సైనిక ప్రతినిధి ఒకరు అమ్మాన్ రేడియోద్వారా ప్రకటించాడు

అమెరికా "రాకుమారి" మద్రాసులో ప్రత్యక్షం

మద్రాసు, జనవరి 6

మన పరిహాస్య ప్రాంతాల్లో అమ్మల్లో వున్న నిబంధనలను ధిక్కరించి అసమాన్యదమైన విధంగా గత నెల 25 వ తేదీన డార్జిలింగ్ నుంచి ఉడాయించిన ప్రిన్సెస్ జిన్నెదా విన్న మద్రాసులో ప్రత్యక్షమైంది.

ఈమె అమెరికా పౌరురాలు.

మద్రాసులో పట్టుబడిన యీమె పోలీసులకు మారుపేరు ఏదో చెప్పి తప్పుకు పోజూచింది.

ఈమెనేమి చేయాలని మద్రాస్ అధికారులు డార్జిలింగ్‌ను సంప్రతించారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆమె మీద ఎలాంటి చర్యా తీసుకోవాలని భావించడం లేదనీ, ఆమెను స్వేచ్ఛగా దేశం విడిచి వెళ్ళడానికి అనుమతించవచ్చు అని డార్జిలింగ్ అధికారులు మద్రాసుకు సమాధానం పంపినట్లు తెలియవచ్చింది.

గ్యాన్‌చంద్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

ఎంత వ్యయిస్తిం చేస్తున్నా బడా వ్యాపార సంస్థలు, నిరంకుశ అధికార్ల పెత్తనం కాంగ్రెసు పెరిగిపోతోంది. పై అభివృద్ధి నిరోధక వర్గాలు గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వాములతోను, పట్టణ వ్యాపారులతోను, వ్యాపారులతోను సంబంధాలు ఏర్పరచుకున్నారు. పై అభివృద్ధి నిరోధక శక్తులు అధికారాన్ని పూర్తిగా బద్దలు చెయ్యవలసివుంది.

కాంగ్రెసు అధికారాన్ని బద్దలు కొట్టడం సాధ్యం కాదనే భ్రమను గత ఎన్నికలలో పోగొట్టడం జరిగిందనీ, అది చాలా ఉపయోగకరమనీ అన్నారు. కాంగ్రెసు నష్టపోయినమేరకు అతివాద పక్షాలు. మితవాద పక్షాలు విజయాలు సాధించాయి కాని, కాంగ్రెసుకు ప్రత్యామ్నాయశక్తి ఆవిర్భవించలేదని అన్నారు.

అభివృద్ధి నిరోధకులు దాడిని తిప్పికొట్టడానికి, కనీస కార్యక్రమం ప్రాతిపదికపైన ప్రత్యేక కర్తవ్యాల నిర్వహణకు అన్ని అభివృద్ధికర శక్తులు, అతివాద పక్షాలు ఐక్యమవాలని వ్రస్తుత పరిస్థితులు పిలుపునిస్తున్నాయని నొక్కాడు.

సిద్ధాంత విభేదాలతో నిమిత్తం లేకుండా ప్రత్యేక సమస్యలపైన వివిధ సంఘటిత వామపక్షాల మధ్య అంగీకారం సాధ్యమౌతుందని అన్నాడు సిద్ధాంత రీత్యా వర్గకలహాన్ని అంగీకరించని అతివాద పార్టీలేవీ, వర్గకలహాన్ని అంగీకరించే అతివాద పార్టీల వర్గ వైరుధ్య సిద్ధాంతాన్ని అత్యవసర సమస్యలపై ఆచరణ రీత్యా నమ్మించడం సులువేనని చెప్పాడు.

కమ్యూనిస్టుపార్టీలు, సోషలిస్టుపార్టీలు, ఇండిపెండెంటు సోషలిస్టులు అత్యధికమైన అభిప్రాయ భేదాలను విడిచిపెట్టి, సమిష్టి కార్యక్రమం ప్రాతిపదికగా ఐక్యతను నిర్మించుకోవాలనీ, అందుకు వ్యక్తిగత అంశాలను విడిచిపెట్టి అనుకూల అంశాలనే తీసుకోవాలనీ, అతివాద పక్షాల ఐక్యత, సంయుక్త కార్యాచరణ ధ్యేయంగా వుంచుకోవాలనీ నిర్జప్తిచేశాడు.

హంఫ్రీకి చుక్కెదురు

(1 వ పేజీ తరువాయి)

దింపటం జరిగింది.

హంఫ్రీ ఆఫ్రికా దేశాలలో పర్యటన జరుపుతున్నాడు. ఈ పర్యటనలో ఇంతవరకు జరుగుతుంటి సంఘటనివరగటం ఇదిరెండవసారి.

మొదటిసారి జనవరి 4 న కాంగోలోని కిన్షాసా పట్టణంలో విద్యార్థి ప్రదర్శకులు హంఫ్రీ కారును చుట్టుముట్టి అమెరికా వ్యతిరేక నినాదాలుఇచ్చారు తమ పిడికిళ్ళలో కారునుదాచారు.

కాంగ్రెస్‌పాలనలో నగ్నసత్యాలు!

రచయిత: శ్రీ వై. ఎస్. సిన్హా

కం॥ అప్పా! నీవే నిజ లిం
గప్పా! నిజముగా వచింపు - కాంగ్రెస్ మేల్
జెప్పుము! చేసిన దెవ్వరి
కప్పా! గాంధిగా స్మరించి-ఘనమగు జెండాస్॥

కం॥ చెప్పరి కాంగ్రెసు పెద్దల్
గొప్పల్ వేదికల మీద కొండంతలుగా
చెప్పిన వెల్లయుఁ జూడగ
గప్పాలై పోయె దొంగ కాంగ్రెస్! భాయీ॥

సీ॥ వృద్ధ కాంగ్రెసు మహాసంస్థ దెబ్బది యేండ్ల
జీవి. యీనాడు నిర్జీవి భాయి,
ఏటేట లక్ష లీరీతిగా వెచ్చించి
ధర్మ సూత్రాలు పెద్దగ రచించి,
అమలులో సున్న! దేశమున మేర్ సున్న! దా
రిద్ర్యాన ప్రజలు నిర్జీవులైరి,
కటికి దారిద్ర్యాన కట కటాయను బీద
వారి డబ్బిట్లు దుర్ వ్యయము జేయ,

గీ॥ దగునె జెప్పుమ నీవె సత్యము నిజంబు
ఎందుకీ విహారాలు? ఆడంబరాలు?
రంగు రంగులజెండాలు రాట్నములతో?
శుద్ధ బద్దరు బోపీ ప్రబుద్ధులార?

సీ॥ ఆరేడు రూపాయ లమ్మిన బియ్యమే
ఒక నూరు రూపాయలకును కరువు,
బ్లాకు మార్కెటు నిండ బస్తాలు బస్తాలు,
ఇదిమేమి యిజము - మీ సోషలిజము?
తల నూనె ఒక కిలో వెల ఏడు రూప్యముల్
ఇది యేమి యిజము - మీ సోషలిజము?
చింతపండై దారు చిన్ని రూపాయలా
ఇదిఏమి యిజము — మీ సోషలిజము?

గీ॥ బీదవారల బ్రతుకులు భారమాయె
మధ్యతరగతు లెల్లయు మ్రగ్గిపోయె,
దొంగ కాంగ్రెసువాదుల దొరతనమున
నాశనంబయ్యె! భారతదేశ మెల్ల॥

గీ॥ ఖండఖండాంతరాల భిక్షటనంబు?
తిండిగింజల కేమి దుస్థితి ఘటించె?
వేల కోట్లప్పు లిదియేమి పాలనంబు?
గాంధి భావనలేడ? ఈ కాంగ్రెసేడ?

గీ॥ తిండిగింజల కోసమై తిరిగి తిరిగి
ఖండఖండాంతరాల తాకట్లు మనకు?
భారతాంబయు తలవంచవలసివచ్చె!
కోట్లజనముల బ్రతుకు తాకట్లపాలు?

గీ॥ గాంధిజెప్పిన సత్యాలు కాలదన్ని
ఇరువదేడులు దోచుకొంటిరి గదప్ప!
దేశమునగల హీనస్థితిని గనప్ప!
సత్యలింగమ! నీవే నిజంబు జెపుమ?

గీ॥ గాంధిజెప్పిన సత్యాలు కాలదన్ని
దీర్ఘకాలము పదవుల తిరుగగలర?
పండిపోయెను మీ మహా పాపమప్ప!
సత్యలింగమ నీవే నిజంబు జెపుమ?

గీ॥ స్వార్థములు ఘన్టు! మీకు దేశంబు నెక్కు
పండె నిరువదియేండ్లకే పాపమప్ప!
ఎల్లకాలము దొంగమాటలకు జయమ?
సత్యలింగమ నీవే నిజంబు జెపుమ!

గీ॥ మంత్రు లెందరో కోట్ల శ్రీమంతులైరి!
బంధువులకెల్ల లక్షల పంటలాయె!
మిత్రులకు నెల్ల పర్మిట్ల సత్రమయ్యె!
కామధేనువు స్వార్థాల కాంగ్రెసయ్యె॥

టిటో ఆఫ్రికా, ఆసియా దేశాల పర్యటన

ఆఫ్ఘన్ రాజధాని కాబూలులో తొలి మజిలీ

బెల్గ్రేడ్, జనవరి 6

మాసం రోజులపాటు అయిదు ఆసియా, ఆఫ్రికా దేశాల్లో పర్యటించనున్న యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో నేడు తమ సతీ సమేతంగా అఫ్ఘన్ రాజధాని కాబుల్‌కు బయలుదేరి వెళ్ళారు.

టిటో బృందంలో యుగోస్లావియా ఆర్థిక మంత్రి, సెర్బియా పార్లమెంటు చైర్మన్ కూడా వున్నారు

మార్షల్‌టిటో అఫ్ఘన్ నాయకులతో అంతర్జాతీయ పరిస్థితి గురించి వర్తమాన అంతర్జాతీయ పరిస్థితిలో అలీనరాజ్యాల పాత్ర గురించీ, అఫ్ఘన్- యుగోస్లావ్ ఆర్థిక సంబంధాల గురించీ చర్చలు జరుపుతారని, యుగోస్లావియా ప్రభుత్వ వర్గాలవారు చెబుతున్నారు.

కాబూల్ తరువాత ఆయన భారత, పాకిస్తాన్, కాంబోడియా, ఇథియోపియా రాజధానులను సందర్శించాలనేది మార్షల్ టిటో ప్రస్తుత కార్యక్రమం. అయితే, యీ పర్యటనలోనే ఆయన మరో కొన్ని దేశాలకుకూడా వెళ్ళవచ్చు ననుకుంటున్నారు.

అఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, కాంబోడియా దేశాలను ఆయనవెళ్ళడం యిదే మొదటిసారి.

ఈ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు ఆయన అరబ్ రిపబ్లిక్‌ను గూడా సందర్శించవచ్చునని ఊహిస్తున్నారు.

మార్షల్ టిటో వివిధ దేశాలను సందర్శించేప్పుడు ఆయాదేశాల నాయకులతో సంప్రతించే ప్రముఖ అంశాలలో యీ సంవత్సరాంతంలో ఢిల్లీలో జరుగనున్న ప్రపంచ వర్తమాన దేశాల వాణిజ్యాభివృద్ధి మహాసభ విషయం ఒకటి.



మహాసభను ప్రారంభిస్తున్న రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ యెల్లమందారెడ్డి; అధ్యక్షవర్గం

కాంగ్రెస్ అధ్యక్షునికి స్వాగతం:

సికింద్రాబాద్ స్టేషనులో ముఖ్యమంత్రి ప్రభృతులచే

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7

కాంగ్రెస్ అధ్యక్షపీఠాన్ని అలంకరించనున్న శ్రీ నిజలింగప్పకు నేటి ఉదయం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఘనమైన స్వాగతమిచ్చారు. ప్రత్యేక రైలునుండి దిగుతున్న సమయంలో ఆయనపై పుష్పవర్షం కురిపించారు

విరాధర్వాల్రాల వేషంతో ఒకమహిళా బృందం ఆయనకు మంగళహారతి, నాదస్వరం తదితర వాయిద్యాలతో స్వాగతం పలికింది

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కాసాని వెంకటరత్నం నాయకత్వాన కాంగ్రెస్‌పార్టీ పక్షాల శ్రేయకులు నిజలింగప్ప, కాసురాబ్‌లకు స్వాగతం చెప్పారు.

తరువాత ఆయన అలంకరించబడిన బాంబులేరికాపో లాల్‌బహదూర్‌నగర్‌కు తీసుకుపోబడ్డారు.

స్టేషన్ నుండి లాల్‌బహదూర్‌నగర్ వరకు 8 మైళ్ళ దూరాన్ని 11 అశ్వంతో, తెలంగాణలో అలంకరించారు. శ్రావణ్ కాపును అపి కొందపూలదండలు, మంగళహారతులు ఇచ్చారు.

నేడు సెలవు దినమైనందున ఈ ప్రత్యేక రైలుబండి స్టేషన్ చేరగానే జనసమూహం కాసురాబ్. నిజలింగప్పపై విరుగబడ్డారు. వలంటీర్లు, పోలీసు, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుల చుట్టూ వలయం ఏర్పరచి దోవ నడిపించారు.

పి. ఎస్. పి. ఎస్. ఎస్. పి. ల విలీన సమస్య

గోరఖ్‌పూర్, జనవరి 6

పి. యస్. పి. ఎస్. ఎస్. పి.ల విలీన సమస్యేలేదని నిన్న ఇక్కడ ఎస్. ఎస్. పి నాయకులు శ్రీ విశ్వేశ్వర్‌దయాల్ తెలియజేశారు.

పి.యస్.పి. ఎస్ ఎస్.పి. విలీనసమస్యపై కాన్పూర్‌లో పి. యస్. పి. జాతీయ కార్యవర్గం గావించిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు.

సోషలిస్టు ఫోరం నాయకుల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మైన మార్పులను వాంఛిస్తున్నారనీ వారు చెప్పారు.

అధికార విధానాల్లోను, కార్యాచరణలోను వారి అభిప్రాయాలు ప్రతిబింబించేందుకు కార్యకర్తలను సమీకరించి పోరాటం జరుపుతామని వారు తెలియజేశారు.

అభ్యుదయ కాంగ్రెసు వాది అంటే ఎవరో నిర్వచించమని కోరగా శ్రీ మోహన్ ధారియా వివరించారు. కాంగ్రెసు ఎన్నికల వరణాళికను ఆమోదించిన వారందరు ఆయన అభిప్రాయం ప్రకారం అభ్యుదయ వాదులే. అభ్యుదయవాదిగా ధలామణి అవడానికి సోషలిస్టు కార్యాచరణకు కాంగ్రెసు ఫోరం కార్యక్రమాన్ని కూడా ఆమోదించవలసిన అవసరంలేదు

కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ నిజలింగప్పకు వారు స్వాగతం యివ్వారంటే, వారి అభిప్రాయం ప్రకారం ఆయన కళంకంలేని వాడు. అందుచేతనే మోహన్ ధారియా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. ఆయన ప్రకటనలో వారు సంతృప్తి చెందారు.

పశ్చిమ బెంగాల్లో కాంగ్రెసు ప్రభుత్వం జరిపినకార్యక్రమం మీద బలపరుస్తారా అని అడగ్గా, దానిపై తామ యింకాచదవలసివున్నదనీ, తమ అభిప్రాయాన్ని త్వరలో తాయుట్టి అభిప్రాయాన్ని గ్రంథస్థం చేయలేనని, యింతవరకు వెలిబుచ్చిన అభిప్రాయాలు వ్యక్తిగతఅభిప్రాయాలనీ వారుచెప్పారు.

ఓంపు సొంపుల కొలతలతో సౌందర్య నిర్ణయం

సోవియట్ మహిళల యీ సడింపు

మాస్కో, జనవరి 6

యువతుల ఓంపు సొంపులనూ, ఎమ్మెన్నుతాలను కొలిచి సౌందర్యాన్ని నిర్ణయించే పెట్టుబడిదారీ దేశాల పద్ధతిని సోవియట్ మహిళలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు! అని ఇరినా ఎవసుమేనా అనే సోవియట్ రచయిత్రి యీ వారం సోవియట్ కార్మిక సంఘాల పత్రికలో రాసింది.

అదనారి అందదందాల్ని, ఊర్ధ్వ ఆలోచనాల కొలతలను దిగజార్చడం జుగుప్సాకరం; అందాన్ని గజిత శాస్త్రంద్వారా మార్చడం అని ఆమె విమర్శించారు.

యువతుల మేధాశక్తినీ, వివిధ వనుల్లో వారి నైపుణ్యాన్నీ కొలవాలి. సోవియట్ యూనియన్‌లో ఇలాంటి పోటీలు నిర్వహించబడుతున్నవి అని ఆమె రాశారు. (యు. ఎన్. ఐ.)

తలదగ్గర శరీర భాగం కలవేయండి అనించి ఇద్దరు కవలలను ఇక్కడి పిల్లల హాస్పటల్‌లో డాక్టర్లు విజయవంతంగా ఎగదీయు గలిగారు.

కాథరిన్, షెర్లి పేర్లగల ఈ కవలలు గత అక్టోబరులో జన్మించారు. తల్లి గర్భం నుండి వీరిని ఆపరేషన్‌ద్వారా వెలికి తీశారు

మధ్యంతర ఎన్నికలకై గుర్నాంసింగ్ డిమాండ్

ప్రధానిని కలుసుకున్న సందర్భంగా

న్యూఢిల్లీ, జనవరి 6

పంజాబ్ శాసనసభను రాష్ట్రపతి ఉత్తర్వుతో రద్దుచేసి, పోలీసు రాజ్యంగా మారిన పంజాబ్‌ను కాపాడేందుకు మధ్యంతర ఎన్నికలు జరపాలని నేడిక్కడ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్ డిమాండ్ చేశారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఉప ప్రధాని శ్రీమూర్తీ దేశాయి కలుసుకున్న సందర్భంగా ఆయనపై డిమాండ్ చేశారు.

కమ్యూనిస్టుపార్టీ, జనసంఘం, యితర పార్టీల ప్రతినిధులు శ్రీ గుర్నాంసింగ్ నాయకత్వాన కేంద్ర మంత్రులను కలుసుకొని పంజాబ్ రాజకీయ పరిస్థితిని వివరించారు.

హోంమంత్రి శ్రీదావన్, ఆహార మంత్రి శ్రీ జగజీవన్‌రాం, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్‌లను ఈ ప్రతినిధి వర్గం నిన్న కలుసుకున్నది.

అధికార మూలకు వ్యతిరేకంగా చట్టబద్ధ రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటున్న వారిపై దౌర్జన్యానికి దారితీసే కవ్వింపు తర్యలు చేస్తున్న పరిణామంగా పంజాబ్ పరిస్థితి అధ్వాన్నంగా తయారవుతున్నదని తమ ప్రతినిధివర్గం కేంద్ర నాయకులకు వివరించినదని శ్రీ గుర్నాం సింగ్ పత్రికా విలేకరులకు తెలిపారు.

ప్రత్యేక సిక్కు రాష్ట్రంకై తన డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తున్న మాస్టర్ తారా సింగ్ ముఠాతో శ్రీ గిల్ మంత్రి వర్గం కుమ్మక్కై పేర్పాటు శక్తులను ప్రోత్సహిస్తున్నదని శ్రీ సింగ్ అన్నారు.

పంజాబ్‌లోని తీవ్ర పరిస్థితి కేంద్ర నాయకుల ఎదుట పెట్టడంలో తమ ప్రతినిధి వర్గం జయప్రదమైందని శ్రీ సింగ్ తెలిపారు.

కరోనరీ గురుద్వారా కమిటీ అధ్యక్షులు వంత్‌సింగ్ సింగ్‌పై అల్పమైన కారణాలతో బెయిల్ ఇవ్వడానికి నిరాకరించి వారంరోజుల్లో శ్రీ లక్ష్మణసింగ్ గిల్ జారీ చేశారని, పౌర ఉద్యోగులను బెదిరింపులు చేస్తూ, భయకంపితులను చేస్తూన్నారని ఆయన తెలిపారు. గిల్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఇటీవల జరిగిన నల్ల బెండాల ప్రదర్శన సందర్భంగా వేయి మందికి అవకాశం చేశారని ఆయన అన్నారు.

జనవరి 21 న ప్రజాపోద్యమం

శ్రీ గిల్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా జనవరి 21న ప్రజాపోద్యమాన్ని ప్రారంభించనున్నామని, ఆ రోజున రాష్ట్ర గవర్నరుకు ఒక మెమొరాండం సమర్పిస్తామని శ్రీసింగ్ ప్రకటించారు.

తదనంతరం లక్షలాది సంతకాలతో మరొక మెమొరాండాన్ని రాష్ట్రపతికి సమర్పించనున్నామని ఆయన చెప్పారు.

(యు. ఎన్. ఐ)

చావన్‌తో షేక్ అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ, జనవరి 1

షేక్ అబ్దుల్లా నేడు కేంద్ర హోంమంత్రి చావన్‌ను కలుసుకొని 75 నిమిషాలపైగా చర్చలు జరిపారు.

రిటెన్షన్‌నుండి విడుదలయిన అనంతరం శ్రీ అబ్దుల్లా హోంమంత్రిని కలుసుకోవడం ఇదే ప్రథమం.

హోంమంత్రిని కలుసుకున్న అనంతరం ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, 1747 నుండి మొత్తం పరిస్థితి తాము సమీక్షించామని, ఉత్సాహంగా తాము అభిప్రాయాలు మార్చిపి చేసుకున్నామని, అయితే తనకు సంబంధించిన ప్రధాన సమస్యకూడా చర్చకు వచ్చిందని శ్రీ అబ్దుల్లా చెప్పారు.

పాకిస్తాన్ నాయకులతో చర్చల నిమిత్తం పాక్‌ను సందర్శించాలన్న తన పథకాన్ని గురించి కూడా చర్చించారా? అని అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆ దశ ఇంకా రాలేదని అన్నారు.

భారత-టర్కీల మధ్య ఒప్పందం

ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల అభివృద్ధికై

న్యూఢిల్లీ, జనవరి 6

వాణిజ్యం, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఉభయదేశాలమధ్య సంబంధాలను అభివృద్ధిచేసుకొనటానికి భారత, టర్కీలు నేడు ఒక ఒప్పందానికి వచ్చాయి

తమ తమ అధికారుల సహాయంతో టర్కీ విదేశాంగమంత్రి ఇషాన్ సాన్రికాగ్లా, గిల్, భారత విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఆర్. భగత్‌ల మధ్య దాదాపు 2½ గంటలపాటు జరిగిన చర్చల అనంతరం ఒప్పందానికి వచ్చారు.

ఉభయదేశాల మధ్యనున్న సాధారణ రాజకీయ సంబంధాలపై ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని టర్కీ విదేశాంగమంత్రి అభిప్రాయపడ్డారు.

టర్కీ విదేశాంగ మంత్రి వర్యటన ముగింపు సందర్భంగా మంగళవారంనాడు ఒక సంయుక్త ప్రకటన వెలువడుతుంది.

ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల అభివృద్ధిపై వాణిజ్య, పరిశ్రమ మంత్రిత్వశాఖలతో సాంకేతికస్థాయి చర్చలు జరగాలని ఉభయ ప్రతినిధివర్గాలు అభిప్రాయపడ్డాయి.

పాకిస్తాన్‌తో భారతదేశానికున్న సమస్యలను, కాశ్మీరు సమస్యల్లో భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ భగత్ టర్కీ విదేశాంగమంత్రికి వివరించారు.

ఉభయ దేశాల, ప్రజల చారిత్రక, సాంస్కృతిక సాంప్రదాయాల పరిధిలో భారత్‌తో మైత్రి సంబంధాలను అభివృద్ధిచేసుకోవాలని టర్కీ కాంక్షిస్తున్నదని కాగ్లాయాంగిల్ తెలిపారు.

కళ, సంగీతం, విజ్ఞానశాస్త్ర రంగాలలో కూడా సంబంధాలను అభివృద్ధిచేసుకోవాలని ఆయన అన్నారు.

చర్చలు సంతృప్తికరంగా సాగిన అనంతరం కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ చర్చలలో పాల్గొన్నారు.

టర్కీలో భారతీయ పెట్టుబడులు, ఉమ్మడి పథకాలకు గల అవకాశాలను కనుగొనాలని, ఉభయ దేశాలమధ్య వాణిజ్యం అభివృద్ధికి ఆటంకంగానున్న అడ్డంకులను తొలగించే మార్గాలను కనుగొనాలని శ్రీ దినేష్‌సింగ్‌కు కాగ్లాయాంగిల్ సూచించారు.

ఆ సూచనను శ్రీ దినేష్‌సింగ్ అంగీకరిస్తూ, భారత, ఐక్య అరబ్ రిపబ్లిక్ యుగోస్లావియాలు రూపొందించిన త్రైపాక్షిక ఒప్పందంతో సహకరించవచ్చునని అన్నారు.

కర్నూలులో విద్యార్థులపై లాఠీఛార్జి

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా

కర్నూలు, జనవరి 6

నేడిక్కడ హిందీ వ్యతిరేక ప్రదర్శనలు సాగిస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి జరిపిన వలితంగా కొందరు విద్యార్థులు గాయపడ్డారు

నిషేధాజ్ఞలను ఉల్లంఘించారనే కారణంగా 21 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అందులో ఎక్కువమంది విద్యార్థులు.

500 మంది విద్యార్థులు ప్రధాన తపాలా కార్యాలయంవద్దకు ఊరేగింపుగా వెళ్ళుదారిలో వాహనాలను నిలుపుదేసి వాటిమీద హిందీ వ్యతిరేక నినాదాలు రాశారు.

నిన్న యిక్కడి బస్సులపైనా, కార్లపైనా రాళ్ళు రువ్విన వలితంగా ఒక ప్రయాణీకుడు సహా ముగ్గురు గాయపడ్డారని హైదరాబాదు పోలీసు కేంద్ర కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలిపారు

గుంటూరు, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో ఎలుగెత్తిన హిందీ వ్యతిరేక ఆందోళనగానులు రైతులను విలువుదల చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎత్తిన గోదావరి జిల్లాలోని పెంటపాడు హైస్కూలు విద్యార్థులు గూడ్సు రైలుఆపి కప్లింగులను తొలగించి వేశారు. తాడేపల్లి గూడెం హిందీ చిత్రాలను రద్దు చేయవలసిందిగా ఒక సినిమా హాలు అధికారిని విద్యార్థులు కోరారు.

హిందీ వ్యతిరేక ఆందోళన దృష్ట్యా గుంటూరులో మున్సిపల్ హైస్కూలుకు అధికారులు నిన్న సెలవును ప్రకటించారు.

హిందీని దుర్దే విధానానికి అనుమతి తెలుపుతూ విశాఖపట్నంలో ఎ. ఎ. ఐ. యస్. హైస్కూలు విద్యార్థులు నిన్న హిందీపరీక్షకు గైరు హాజరయ్యారు.

కరువుభత్యం సమస్య

ప్రభుత్వ నిర్ణయానికి ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జనవరి 6

మాసం రోజులపాటు చర్చలు జరిగిన అనంతరం ప్రభుత్వం ఏకపక్షంగా ఈ నిర్ణయాన్ని ప్రకటించడం దురదృష్టకరమని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణసమితి కన్వీనర్ ఎ. శ్యామసుందరరావు ప్రకటించారు.

ప్రభుత్వప్రకటన ఉద్యోగులకు ఆశాభంగం కలిగిస్తుంది. 1967 నవంబరు నాటికి జీవన వ్యయ సూచీ 80 పాయింట్లు పెరిగింది. 1967 జూన్‌నాటికే 20 పాయింట్లకు పెరిగింది, 20 పాయింట్లకే పరిమితం చేస్తామంటే. అదీ 1968 జనవరి 1 నుండి అని ప్రభుత్వం ఎలా యోచించిందో అర్థంకాదు.

ఆందోళనను కొనసాగించడం తప్ప ఉద్యోగులకు ప్రత్యామ్నాయ మార్గంలేదు. తక్షణ కార్యక్రమం ఏమాలను నిర్ణయించడానికి కార్యాచరణ సమితి రేపు సమావేశమౌతున్నది.

అరబ్ శిఖరాగ్ర సభ వాయిదాకు ఈజిప్టు ప్రతిపాదన

కైరో, జనవరి 6

జనవరి 17 న రాబత్‌లో జరుగనున్న అరబ్ శిఖరాగ్ర సభను వాయిదా వేయాలని అరబ్ లీగ్ సమితి కోరుతూ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రతిపాదించింది

ఈ ప్రతిపాదన విషయమై తమ ప్రభుత్వాలతో చర్చించాలని అరబ్‌లీగ్ దేశాల ప్రతినిధులు చెప్పారు.

రాష్ట్రపతిచే పరదీప్ ఓడరేవు సందర్శన

పరదీప్, జనవరి 6

రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ ఒరిస్సా రాష్ట్రంలోని పరదీప్ ఓడరేవును నేడు సందర్శించారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్ వెళ్ళారు.

పోర్టు ట్రస్టు ఛైర్మన్ శ్రీ కర్తార్ సింగ్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

(యు. ఎన్. ఐ)

వారణాసిలో విద్యాలయాల పునఃప్రారంభం

వారణాసి, జనవరి 6

ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శనల కారణంగా దాదాపు నెలరోజులపాటుగా మూతబడిన విద్యాలయాలను వారణాసిలో నేడు తెరిచారు. నేటినుంచి విద్యాలయాలు పాఠాంశ నడుపుతున్నాయని విద్యాలయాల అధికారులు ప్రకటించారు.

110 సార్లు అంక జాతీయుల చొరబాటు

భారత భూభాగంలోకి

షిల్లాంగ్, జనవరి 6

సాయుధులైన పాకిస్తాన్ జాతీయులు 1967 లో భారత్ భూభాగంలోకి 110 సార్లు దొంగచాటుగా వచ్చారని నేడిక్కడ అధికార లెక్కల ప్రకారం తెలియవచ్చింది.

నిద్దరు అసిస్టెంటు పోలీసు ఇన్‌స్పెక్టర్లతోసహా 11 మంది భారతీయులను వారు ఎత్తుకు వెళ్ళారు.

వారు 6 బంధించి దోపిడీలను, దోపిడీలను, 11 దొంగతనాలను జరిపారు. దొంగచాటుగా కార్యకలాపాలను సాగించారు 180 పశువులను దొంగిలించారు.

ఐదు రాష్ట్రాల వార్షిక ప్రణాళికలపై చర్చలు

సోమవారంనాడు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 6

ఐదు రాష్ట్రాలకు సంబంధించి 1968-69 సాంవత్సరిక ప్రణాళికలపై ప్రణాళికా సంఘంలో సోమవారంనాడు చర్చలు ప్రారంభమవుతాయని నేడిక్కడ తెలియవచ్చింది.

సాంవత్సరిక ప్రణాళికను రూపొందించుకోవాల్సిన రాష్ట్రాలు బీహార్, పశ్చిమ బెంగాల్, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్.

ఈ చర్చలు రాష్ట్ర ముఖ్యమంత్రులు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు. ప్రణాళిక సంఘం ప్రతినిధుల మధ్య సాగుతాయి చర్చలు జనవరి 18 లో ముగుస్తాయని భావించబడుతున్నది

మిగతా రాష్ట్రాల ప్రణాళికలకు సంబంధించిన చర్చలు గత మాసంలోనే పూర్తయినాయి.

భారత, టర్కీ దేశాల మధ్య సంయుక్త పరిశ్రమలు

టర్కీ విదేశాంగమంత్రి సూచన

న్యూఢిల్లీ, జనవరి 6

భారత్ టర్కీదేశాల మధ్య స్నేహ సహకారాల పెంపును గురించి భారత విదేశీవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ భగత్, టర్కీ విదేశాంగ మంత్రి ఇషాన్ సాన్రికా నేడు సంభాషణను కొనసాగించారు.

టర్కీ విదేశాంగ మంత్రి 6 రోజుల పర్యటన ముగియగానే ఒక సంయుక్త ప్రకటన వెలువడ గలదని తెలుస్తున్నది.

భారత, టర్కీ దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక సంబంధాలు బలపడాలనీ, వీటి పరిధిలో రాజకీయ సంబంధాల మీదకూడ ప్రతిబింబించగలదని టర్కీ విదేశాంగమంత్రి తెలియజేశారు.

ఈ సామర్థ్యం ఆయన ఉప ప్రధానినీ, వాణిజ్యమంత్రినీ కలుసుకున్నారు.

ఉభయ దేశాలమధ్యగల వ్యాపారఅంకెలని తొంగిచూచినీ, సంయుక్త పరిశ్రమలస్థాపనాలని టర్కీవిదేశాంగమంత్రి, శ్రీ దినేష్ సింగ్‌కు సూచించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసేతర ప్రభుత్వాల్ని కూలద్రోయాలట!

విజయవాడ స్టేషన్‌లో నిజలింగప్పప్రసంగం

విజయవాడ, జనవరి 6

కాంగ్రెసేతర ప్రభుత్వాలు తమ పనిని నిర్వహించడంలో విఫలమయ్యాయనీ, కాంగ్రెసేతర ప్రభుత్వాలను తప్పని సరిగా కూలద్రోయాలని కాంగ్రెసు అధ్యక్షుడు పదవికి స్వీకరించిన తోడనే శ్రీ నిజలింగప్ప నేడిక్కడ అన్నారు.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో నేటిరాత్రి ఆయనకు విజయవాడపట్టణ కాంగ్రెసుకమిటీ యిచ్చిన స్వాగతానికి సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

శ్రీయుతులు నిజలింగప్ప, కామరాజ్, తదితర ప్రతినిధులు ప్రత్యేక రైలులో హైదరాబాదు కాంగ్రెసు సభలకు వెళుతూ యిక్కడ కొంతసేపు ఆగారు.

వియత్నాంలో యుద్ధ విరమణకు అమెరికా యత్నం

ఉత్తరవియత్నాం హెచ్చరిక

హాంకాంగ్, జనవరి 6

వియత్నాంలో యుద్ధాన్ని ఉధృతంచేయడానికి, లావోస్‌లో యుద్ధాన్ని విస్తరించేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని ఉత్తర వియత్నాం నేడు హెచ్చరించింది.

ఉత్తర వియత్నాం అధికార వార్తాపత్రిక 'హనోయ్‌దాన్' తన సంపాదకీయంలో పై విషయాన్ని తెలిపింది.

కోయంబత్తూరులో దొంగబంగారం స్వాధీనం

కోయంబత్తూరు, జనవరి 6

కోయంబత్తూరు బజారులో బంగారపు ఆభరణాలు చేసే రెండు దుకాణాలపై కేంద్ర ఎక్సైజు అధికారులు దాడిచేసి 7 వేల రూపాయల కిమ్మత్తుగలిగిన దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారం

అమెరికాకు హాలెండ్ విదేశాంగ మంత్రి విజ్ఞప్తి

హేగ్ (హాలెండ్), జనవరి 6

వియత్నాం సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు వీలైన అన్ని ప్రయత్నాలూ జరుపవలసిందిగా అమెరికాకు హాలెండ్ విదేశాంగమంత్రి జోసెఫ్ లన్స్ నేడు విజ్ఞప్తి చేశారు.

వియత్నాం యుద్ధం శాంతియుత పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేయమని అమెరికాను నిన్న ఇటలీ పార్లమెంటరీ విదేశాంగమంత్రులు వేర్వేరుగా విజ్ఞప్తులు చేయటం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

ఈ రెండు రోజులనూ 3 యూరప్ దేశాలు అమెరికాను ఈరకంగా విజ్ఞప్తి చేయటానికి అత్యంత ప్రాముఖ్యత వుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

పార్లమెంటు ఎదుట ప్రదర్శన

ఘోష్ అరెస్టుకానికి నిరసనగా బెంగాల్ కాలేజీ అధ్యాపకుల నిర్ణయం

కలకత్తా, జనవరి 6

డాక్టరు ఘోష్‌కు బెంగాల్ ప్రభుత్వంపై అధికార మిచ్చిన తరువాత విద్యాసంస్థలపై పోలీసులు జరుపుతున్న దాడికానికి నిరసనగా వచ్చే ఫిబ్రవరినెల రెండవ వారంలో పార్లమెంటుముందు ప్రదర్శన జరిపేందుకు పశ్చిమబెంగాల్ కాలేజీ అధ్యాపకసంస్థ నేటి సాయంత్రం ఒక పదన్నులో తీర్మానించింది.

విద్యాలయాల్లోకి పోలీసులను దొంపించే అధికారాన్ని తీసుకున్న రాష్ట్రప్రభుత్వ దుష్ట విధానాన్ని పరిమించుకోవాలని వీరు ప్రదర్శనలు జరుపుతారు.

ఇదేసమయంలో రాష్ట్రపతి వద్దకు ఒక రాయబారవర్గం ఈ విషయాన్ని తెలియజేసేందుకు వెళ్ళుతుంది.

భాషా వివాదం గడ్డు సమస్య

కె. డి. మాలవ్యా వెల్లడి

హైదరాబాద్, జనవరి 6

భాషా వివాదపరిష్కారం ఏ ఒక్క పార్టీ నిర్ణయంవల్ల సాధ్యమయ్యే పనికాదని ఎ.ఐ.సి.సి. సభ్యులు కె. డి. మాలవ్యా నేడు ఇక్కడ అన్నారు.

ఈ విషయాన్ని సంబంధిత దృష్టికోణం, ఉద్దేశంతోను పరిష్కరించవలసి వున్నదన్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో వివరించిన తరువాత, ప్రతిపక్షపార్టీలు ఎక్కడికక్కడ చేసే సూచనను ప్రధాన మంత్రి తన పరిధిలో తానని ప్రకటన చేయాలని ఆయన అన్నారు.

ప్రతిపక్షపార్టీలు ఏక నిర్ణయానికి రాగల్గితే పార్లమెంటు తీర్మానంలో భాషా సవరణ బిల్లును అందు ఇమిడ్చి ఉండాలని అన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వం అవలంబించిన విధానం సరియైనదేనని అయితే ఏ ఒక్కపార్టీ నిర్ణయం ఈ సమస్యను అదుపులో పెట్టలేదని ఆయన అన్నారు.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉద్యమం

ఎస్. ఎస్. పి. నిర్ణయం

కొచ్చిన్, జనవరి 6

కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడపటానికీ, ప్రజా సంక్షేమం కోసం పాటుపడటానికీ తమ పార్టీ కేంద్ర కార్యవర్గం నిర్ణయించిందని ఎస్. ఎస్. పి. కేరళ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరన్ (ఎం. పి) నేడిక్కడ అన్నారు.

ప్రజల్లోకి వెళ్ళాలంటే తమ పార్టీ అన్ని ఐక్యసంఘటన ప్రభుత్వాలనుండి వైదొలగాలని ఆయన అన్నారు.

కేరళలో భూమిపన్ను రద్దును తమపార్టీ ఒక గుర్తుగా నిర్ణయించి, ఆగస్టులోగా రద్దుచేయమని ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కోరనున్నదని ఆయన అన్నారు.

తమ పార్టీ అభివృద్ధిచెందాలంటే, భూమిశిస్తు రద్దుకోసం కృషిచేయటం ముఖ్యమని కేంద్రకార్యవర్గం భావించిందని ఆయన వెల్లడించారు.

కేరళప్రభుత్వం అనుసరిస్తుంటగా పని చేయకపోయినా తంతవరకు ప్రజలను మేలు చేసిందని ఆయన అన్నారు.

కలకత్తా, జనవరి 6

ప్రఖ్యాత కలకత్తా డాక్టర్ డాక్టర్ బిధాన్ మోహన్ నేడు ఇక్కడ మరణించారు ఈయన వయస్సు 88 సంవత్సరాలు, బ్రహ్మచారికూడా.

ఢాకాలోని భారత హైకమిషన్ ప్రథమ కార్యదర్శి బహిష్కరణ

ఢిల్లీలోని పాక్ హైకమిషనర్ సలహాదారు ఉపసంహరణకు భారత ప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జనవరి 6

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్ ప్రథమ కార్యదర్శి శ్రీ పి ఎస్. ఓబూ నేటి రాత్రికి తూర్పు పాకిస్తాన్ నుండి వెళ్ళిపోవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం నేడు బహిష్కరణ ఉత్తర్వు నిచ్చింది

పాకిస్తాన్ జాతీయులకు శ్రీ యూ డబ్ల్యు యిచ్చి తూర్పు పాకిస్తాన్ నుండి వెళ్ళడానికి వారికి సహాయపడుతున్నారని తన్నకు ఆరోపణలు చేసి అతనను బహిష్కరించారని నేటి సాయంత్రం యిక్కడ భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషనర్ ఈ ఉత్తర్వు వెలువడిన తక్షణమే పాకిస్తాన్ ప్రభుత్వానికి ఒక అసమ్మతి పత్రాన్ని అందజేశారు.

పూర్తిగా నిరాధారమైన తన్నకు ఆరోపణల ప్రాతిపదికపై శ్రీ యూను బహిష్కరించడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని ఆ ప్రకటనలో తెలిపారు.

మరుసటి భారత ప్రభుత్వం ఒక పత్రాన్ని యిచ్చింది.

ఆ పత్రాన్ని పాక్‌డిప్యూటి హైకమిషనర్ శ్రీ అబ్దుల్ రవూఫ్‌ఖాన్‌కు విదేశీ మంత్రిత్వశాఖలో పాకిస్తాన్ డివిజన్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఆర్. యన్. నుజీ నేటి సాయంత్రం 7.45 గంటలకు అప్పగించారు.

భారతదేశ భద్రతకు విఘాతం కలిగించే గూఢచారి, విధ్వంసక కార్యకలాపాలలో శ్రీ అహ్మద్ పాల్గొన్నారని, భారతదేశంలోని జాతీయ వ్యతిరేక శక్తులకు అయుధాలను, డబ్బును శ్రీ అహ్మద్ సరఫరా చేశారని ఆ పత్రంలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ న్యాయ, దౌత్యసూత్రాలను విపరీతంగా, అతనికి మంజూరు చేసిన దౌత్య హక్కులను ఉల్లంఘిస్తూ పాక్ హైకమిషన్ కార్యాలయంలోని సీనియర్ ఉద్యోగి అలా ప్రవర్తించడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని డిప్యూటి హైకమిషనర్‌కు ఆ పత్రంలో తెలిపారు.

'అబ్దుల్లా విడుదల తప్పుడు చర్య'

హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి వివరణ

ఇండోర్, జనవరి 6

షేక్ అబ్దుల్లాను విడుదలచేసి కేంద్ర ప్రభుత్వం మరియొకసారి తప్పుడుపనిచేశారని అఖిలభారత హిందూ మహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ బిజ్‌లాల్ యాదవ్ నిజేష్ నేడు ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్యను భారత్-పాకిస్తాన్ ఉమ్మడి సమస్యగా చిత్రించేందుకు అబ్దుల్లా ఏ మాత్రం వెనుదీయరని ఆయన అన్నారు. తత్ఫలితంగా ప్రభుత్వం కాశ్మీర్‌లో ఆపనంగా చిక్కులు నెదుర్కొనవలసి వస్తుందన్నారు.

కాశ్మీర్ సమాజులోనికి ఆక్రమిస్తున్న అబ్దుల్లాపై న్యాయ విచారణ జరిపించి, శిక్షించాలని ఆయన నొక్కివక్కాణించారు. కాశ్మీర్ భారత అంతర్గత భాగమనీ, దేశంలోని మిగతా రాష్ట్రాలు దృష్ట్యా ఉత్తర ప్రదేశ్, బీహార్, మద్రాస్, అస్సాం, కాశ్మీర్ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు.

కేంద్రం కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల పక్షపాత వైఖరి నవలంబిస్తోందని ఆయన అన్నారు.

అరబ్బు గెరిల్లాలచే 15 గురు ఇజ్రాయిల్ సైనికులవధ

ఆక్రమిత సిరియాలో

డెమాస్కస్, జనవరి 6

ఇజ్రాయిల్ ఆక్రమిత సిరియా భూభాగంలో డిసెంబరు 18 నుండి జనవరి 2 మధ్యకాలంలో అరబ్బు గెరిలా దళము 15 గురు ఇజ్రాయిల్ సైనికులను చంపివేశారని, అరబ్బు గెరిల్లా దళము నేడిక్కడ ప్రకటించారు.

పాలస్తీనా జాతీయ విమోచన సంఘటనకు అనుబంధంగా పనిచేస్తున్న అరబ్బు గెరిలాల జనరల్ కమాండ్ ఈ ప్రకటన చేసింది.

ఈ దాడులలో ఒక గెరిల్లా సైనికుడు మరణించాడనీ, ఇద్దరు గాయపడ్డారనీ ఆ ప్రకటనలో వుంది.

జనవరి 23 నుండి వారం రోజులపాటు నేతాజీ సుభాష్‌చంద్రబోసు జయంతిదినోత్సవాలను జరపాలని ఢిల్లీ రాష్ట్రపార్టీబ్లాక్ నిర్ణయించింది,

నాయకత్వ కాట్లాటలకు ప్రాధాన్యంవహించనున్న కాంగ్రెస్ సభ

లాల్‌బహదూర్‌నగర్ (హైదరాబాద్), జనవరి 6

గత సార్వత్రిక ఎన్నికల్లో దాపుడెబ్బ తిన్న అనంతరం ఇప్పుడు యిక్కడ జరుగనున్న కాంగ్రెస్ మహాసభలో ప్రధాన విధాన సమస్యలపై చర్చలు జరిగే సూచన లేవీ లేవు.

నూతన నాయకత్వాన్ని, అంటే కార్యవర్గాన్ని ఎన్నుకోవడం మినహా మరో విషయంపై కేంద్రీకరణలేదు జనవరి 10 న నేడీన జరుగనున్న 7 గురు కార్యవర్గసభ్యుల ఎన్నికపైనే దృష్టి కేంద్రీకరింపబడింది. ఇది కాంగ్రెస్‌లోని ముఠాల కొట్లాటలకు సంబంధించినది. ప్రస్తుత రాజకీయ, ఆర్థిక సమస్యలపై నాయకత్వం అనుసరించే వైఖరులపై దీని పరోక్ష ప్రభావం వుంటుంది.

అనివాయితీగా సంపిజీ చేయవలసిన అంశం. ఇక రెండవది పార్టీలోని అన్ని అధికార తీర్మానాలనీ ఇంతవరకు సంపిజీ చేయలేదు. రాజకీయ తీర్మానాన్ని తప్పకుండా చేయడానికి తుది క్షణంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

తెరవెనుక జరిగే కార్యకలాపాలన్నింటిలోను వ్యక్తుల మధ్య కొట్లాటలు జరుగుతున్నట్లు తెలియవస్తున్నది కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులు సంజీవరెడ్డి ఇదేవ్యక్తులపట్ల ఇందిరాగాంధీ, కామరాజ్‌ల మధ్య ఘర్షణ జరుగుతున్నది.

కామరాజ్ నందేశంలో భాషా సమస్య ప్రాధాన్యత, ప్రాంతీయ ఐక్యత ప్రముఖమైనవి. ఇందిరాగాంధీ నాయకత్వాన్ని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఉద్దేశించినది మొదటి అంశం. ఇక రెండవది పార్టీలోని అన్ని ముఠాలకు నాయకత్వంలో ప్రత్యేకించి ప్రధాని ఉద్దేశించినట్లు తెలియవచ్చింది. అధ్యక్షుడు నామినేట్ చేసే 14 మంది సభ్యులలో కొన్నికొత్త ముఖాలు ఉండేలా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

కార్యవర్గంలో తగినంత ప్రాతినిధ్యం కోరకు నూతనఅధ్యక్షుడు శ్రీ నిజలింగప్పపై వత్తిడి తెస్తున్నది.

వత్తిడి బెంగాల్ సమస్యకూడా సమీపంలో ప్రముఖం కానున్నది. బెంగాల్ విషయంలో ముందుగింపు చర్యలు ప్రధాని కలిగివుండగా, కేంద్ర ప్రభుత్వం తన్ను తీసుకోవాలని అతుల్య ఘోష్ కోరుతున్నారు.

కాంగ్రెసు మొత్తంగా బలహీనపడింది, సభ్యత్వం పడిపోయింది. వీటిపట్ల ముఠాల పరంగా పార్టీ ఎన్నికలు జరుగలేదు. తత్ఫలితంగా పాత్రధారులే హైదరాబాదు మహాసభకు ప్రాతినిధ్యంవహించాలంటోన్నారు.

భారత్‌లో రక్షణ ఉత్పత్తి పెరుగుదల

కలకత్తా, జనవరి 6

1965 లో చైనా దురాక్రమణ అనంతరం ఈ మూడు సంవత్సరాలలోను భారత ప్రభుత్వ రక్షణ ఉత్పత్తి పరిశ్రమలలో ఉత్పత్తి చాలా అభివృద్ధి అయిందని కేంద్ర రక్షణ ఉత్పత్తి స్టేట్‌మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్ర నేడు అన్నారు.

గార్డెన్‌రీచ్ ఆయుధ కర్మాగారాన్ని సందర్శించిన అనంతరం ఎత్రికలవారితో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

ముఖ్యంగా చిన్నతరహా ఆయుధాల ఉత్పత్తిలో భారత్ ఏ దేనికి తనపైనే ఆధారపడే ఉత్తమమైన ఆయుధాలను తయారు చేస్తుందని ఆయన చెప్పారు.

గత మూడు సంవత్సరాలలో ఉత్పత్తి రెట్టింపు అయిందనీ 8 కోట్లనుండి 6 కోట్ల రూపాయలకు పెరిగిందనీ అందుకు అదనపు పెట్టుబడి 20 లక్షల రూపాయలు మాత్రమేనని ఆయన చెప్పారు.

ఇప్పుడు భారత్ ఏవిదేశీసహాయం లేకుండా సరిహద్దు అవసరాలను తట్టుకోగలదా అని ఒకరు ఎత్నించగా ఏ దేశమూ రక్షణలో నూటికి నూరుపాళ్ళు స్వయం సమృద్ధిని సాధించలేదని ఆయన చెప్పారు.

EDUCATIONAL

"Account Tests: Andhra Pradesh for Executive Officers, Subordinate Officers Parts: I, II; P.W.D. Headmasters & Deputy Inspectors' Tests & Zilla Parishad Tests. Postal Tuition Offered: Questions / Answers & Summaries also available for above Tests.
For Free Prospectus Apply to:
ACCOUNT TEST INSTITUTE, MADRAS-8."

గుంటూరు గోపరాజు క్రికెట్‌లో గగన్ మహల్ జట్టుకు ట్రోఫీ

గుంటూరు, జనవరి 6

విన్నటితో ఇక్కడ ముగిసిన గోపరాజు సోదర్ స్మారక క్రికెట్ పోటీలలో ఆంధ్రా బ్యాంకు క్రికెట్ అసోసియేషన్‌ను 75 పరుగులతో వోడించి గగన్‌మహల్ క్రికెట్ క్లబ్ ఛాంపియన్ షిప్ గెల్చుకుంది

గగన్‌మహల్ బాగ్‌లింగ్ బ్యాటింగ్‌ప్రారంభించి 13 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. అయితే 5వ వికెట్ భాగస్వామ్యం అబీద్ జైను లాబుద్దీన్ జతకలిసి 59 పరుగులు 6వ వికెట్‌కు ముంతాజ్, అబ్దుల్‌వాయ్‌లతో 40 పరుగులు చేయటంతో ఈజట్టు పెద్ద స్కోరు చెయ్యటం సాధ్యమైంది.

అబ్దుల్‌వాయ్ 50 పరుగులు ముంతాజ్ 51 పరుగులు (4 బౌండరీలు 2 సిక్సర్లు) చేశారు. గగన్ మహల్‌జట్టు 45 వోవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు చెయ్యగలిగింది. ఆంధ్రాబ్యాంకు జట్టు బ్యాటింగ్ కాజానయీదీన్ 67 పరుగులు 5 వికెట్లు నష్టపరిచారు.

ఆంధ్రాబ్యాంకు జట్టు వికెట్లు త్వరితంగా పడిపోయాయి. 57 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది 9 వ వికెట్‌కు మూర్తి మహేందర్, మజీద్‌ఖాన్‌లు కలిసి 27 పరుగులు సాధించారు. మహేందర్ 23 పరుగులు చేశారు. గగన్‌మహల్ బౌలర్లు ముంతాజ్ 28 పరుగులకే 7 వికెట్లు నష్టపరచారు ఆంధ్రాబ్యాంకుజట్టు 87 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

డ్యూరాండ్ ఫుట్‌బాల్

ఈస్ట్ బెంగాల్ జట్టు సెమీఫైనల్లు చేరుకు

న్యూఢిల్లీ, జనవరి 6

ఇక్కడ జరుగుతున్న డ్యూరాండ్ కప్పు ఫుట్‌బాల్ పోటీలలో నేడు జరిగిన క్వార్టర్ ఫైనల్ పోటీలో ఈస్ట్ బెంగాల్ జట్టు 2-1 గోలులతో మద్రాసు రెజిమెంటల్ జట్టును వోడించి సెమీఫైనల్స్‌కు చేరుకుంది.

అట మొత్తంలో స్కోరు చేసిన 3 గోలులూ మొదటి సగంలోనే స్కోర్ చెయ్యబడ్డాయి

బెంగాల్ జట్టు 2.0 గోలుల ఆధిక్యతతో వుండగా రెజిమెంటల్ జట్టు ఎదురుగా అది ఒక గోల్ చెయ్యగలిగింది. ఈ జట్టు వోడిపోయినా మంచి నిబ్బరంగా ఆడింది.

ఆసియా స్త్రీల హాకీలో

కెన్యా జట్టుపై బ్లూస్ జట్టు విజయం

న్యూఢిల్లీ, జనవరి 6

లేడీహార్డింజ్ గ్రౌండ్సులో ఈరోజు ప్రారంభమైన మొదటి ఆసియా స్త్రీల హాకీ ఛాంపియన్‌షిప్స్‌లో భారత (బ్లూస్) స్త్రీల జట్టు కెన్యా స్త్రీల జట్టును 2.1 గోలులతో వోడించింది.

పోటీలలో సింహళం కెన్యా జపాన్ ఇరాన్ దేశాలూ మన దేశంనుండి రెండు టీములు పాల్గొంటున్నాయి.

భారత (బ్లూస్) స్త్రీల జట్టుకు కులదీప్ కౌర్ నాయకత్వం వహించగా, కెన్యా జట్టుకు జోయిస్ ముగోన్ నాయకత్వం వహించారు.

హైదరాబాదు ఫుట్‌బాల్ జట్టుకు జానకిరామ్ నాయకత్వం

హైదరాబాదు, జనవరి 6

జాతీయ క్రీడా పోటీల సందర్భంగా పుణాలో జరుగనున్న వికర్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలకు పాల్గొనే హైదరాబాదు జట్టుకు జానకిరామ్ నాయకత్వం వహిస్తారు. ఇతర యువకులు అక్బార్, పాషా, వికర్, కరీమ్, పవార్, క్వాజీమా, జాఫర్, అమర్ సింగ్, కరప్పయ్య, జనీర్, చక్రవర్తి, దేవేందర్, జయరామ్, యాదవ్, జ్వాలా, ఎద్వర్డ్ టీములో మిగతా సభ్యులుగా వుంటారు.

శ్రీ వి. రామమూర్తి మానేజర్‌గానూ, శ్రీ జి. వై. ఎన్. లాయిక్ కోచ్‌గానూ వ్యవహరిస్తారు.

జనవరి 10 న జరిగే మొట్టమొదటిపోటీలో ఈ జట్టు మైసూర్ జట్టుతో ఆడుతుంది.

నెహ్రూ వాక్సిటుస్‌లో కోజీ మూగెలుపు

న్యూఢిల్లీ, జనవరి 6

ఇక్కడ జరుగుతున్న నెహ్రూ మెమోరియల్ కాన్సింటస్ సింగిల్స్ పోటీలో జపాన్ ఆటగాడు కోజీమా ఫైనల్స్‌లో తనదేశస్థుడైన అకియామాను 15.4 15.10 గేములతో వోడించి ఛాంపియన్ షిప్ గెల్చుకున్నాడు.

డబుల్స్‌లోకూడా జపాన్‌కు చెందిన కోజీమా, అకియామాలకంటే కాబర్ట్ మాహాగ్ (స్కాట్‌లండ్) రిచర్డ్ పర్సర్ (న్యూజిలాండ్) లను 12.15, 15.6, 15.11 గేములతో వోడించి ఛాంపియన్ షిప్ గెల్చుకున్నారు.

స్త్రీల సింగిల్స్ ఫైనల్సులో కుమారి దమయంతి నుబేకార్ (శ్రీ. పి.) కోకామాత్తి (మహారాష్ట్ర) లను 10.12, 12.9, 11.7 గేములతో వోడించి ఛాంపియన్ షిప్ గెల్చుకుంది.

వర్ధమానదేశాల ఆర్థికాభివృద్ధికై నూతన పథకం

ఐరాస మహాసభలో చర్చించబడే సూచన

న్యూఢిల్లీ, జనవరి 6

పూర్తి మారకం రూపంలో చెల్లించాల్సిన విదేశ రుణాలను చెల్లించడానికి గడువును 20 సంవత్సరాలు పెంచాలని ఢిల్లీలో వచ్చే నెల జరగబోయే ఐరాస మహాసభలో భారత్ తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలు వత్తిడి తేగలవని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

దీర్ఘకాలిక సహాయకరణ ఒప్పందాలు అధికతరమైనపుడు అభివృద్ధి పథకాలు దెబ్బతినకుండా ఒప్పందాలను సవరించాలని వారు వాదిస్తారు.

ఈ పథకం ప్రకారం ఆయా ప్రాంతీయ అభివృద్ధి బ్యాంకులలో విదేశీ రుణాలు స్థానిక మారకం రూపంలో డిపాజిట్ చేయబడతాయి ఆ ప్రాంతీయ బ్యాంకులు ఆ ధనాన్ని ఆ ప్రాంతంలో అభివృద్ధి అవసరాలకై జరిగే దిగుమతులకై ఆ 20 సంవత్సరాలలోను వినియోగిస్తాయి.

ఈ పథకం నాలుగు హామీలపై ఆధారపడి వున్నది.

ఈ పథకం మూలంగా అభివృద్ధి పొందుతున్న దేశాలలో ఉత్పత్తి అభివృద్ధి చెంది ప్రస్తుత విదేశమారక చెలింపు స్థాయి పెరుగగావుంది. తద్వారా రుణాలను 20ఏళ్ళలో ధనరూపంలో చెల్లించడం సాధ్యపడుతుంది.

మహాసభ ప్రపంచ బ్యాంకు తయారు చేసిన ఒక నమూనాలో ఆర్థిక పథకాన్ని పరిశీలిస్తుంది.

ఈ పథకం అనుకోకుండా ఎగుమతులలో దెబ్బతిన్న అభివృద్ధి పొందుతున్న దేశాలను సహాయంచేసే విధంగా ఏర్పరచబడుతుంది. అనుకోకుండా దిగుమతులు పెరగటాన్నికూడా పథకంలో చేర్చాలని భారత్ కోరుతుందని తెలుస్తోంది.

ఒక ప్రణాళికా కాలంలో అనుకోకుండా ఒప్పందపు ఎగుమతుల నిజపు ధరలు తగ్గిపోవడం వంటివి జరిగిన సందర్భాలలో ఆ దేశాలకు సహాయం చేసేందుకు ఈ ప్రాణాళిక నిర్దేశింపబడింది. ఇందుకై ఏటా 30 నుండి 40 కోట్ల డాలర్లు అవసరమౌతాయని బ్యాంకు అంచనావేసింది. ఆ విధంగా ఇచ్చిన రుణాల మూలంగా ఆ దేశంయొక్క ఆర్థిక వ్యవస్థ మెరుగయే అవకాశం ఉన్నది.

ఐరాస వాణిజ్య మహాసభకు 63 మంది భారత్ ప్రతినిధులు

శ్రీ దినేష్ నాయకత్వాన

న్యూఢిల్లీ, జనవరి 6

ఫిబ్రవరి 1 నుండి ఢిల్లీలో జరగబోయే ఐక్యరాజ్య సమితి వ్యాపారాభివృద్ధి రెండవ సమావేశానికి భారత్ తరపున 63 మంది సభ్యులు గల పెద్ద ప్రతినిధి వర్గం పంపబడుతూంది.

ఈ విషయం నేడిక్కడ ప్రకటించబడింది. వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రతినిధివర్గానికి నాయకులుగా వ్యవహరిస్తారు. ఆయన సమావేశానికికూడా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడతారని భావించబడుతోంది.

భారత ప్రతినిధివర్గానికి విదేశాంగ స్టేట్ మంత్రి శ్రీ భగత్ వాణిజ్య ఉపమంత్రి శ్రీ వి పెరుమాళ్ సహాయకులు

వాణిజ్య కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ ఉప నాయకులు.

ఈ ప్రతినిధివర్గంలో ఆంధ్రకు చెందిన శ్రీ సుద్ధి సుదర్శనం కూడా ఉన్నారు. వాణిజ్య ఆర్థిక, పారిశ్రామిక, విదేశాంగ, ఆహార మంత్రిత్వశాఖల కార్యదర్శులూ, అదికారులూ ఆ సమయం పార్లమెంటు సభ్యులూ, పరిశ్రమల చేతివృత్తుల సంఘాల తదితర అసదారుల ప్రముఖులు వాణిజ్య పరిశ్రమ మండలుల ప్రతినిధులు ఈ ప్రతినిధివర్గంలో సభ్యులుగా ఉన్నారు.

కొయ్యాలలో మరొక 6 స్వల్ప కుంపనలు

కొలాబా రికార్డు

బొంబాయి, జనవరి 6

కొయ్నా ప్రాంతం కేంద్రంగా నేటి ఉదయం 7.40 గంటలకు ఈ 24 గంటల లోను 6 చిన్న తరహా భూకంపనలు సంభవించినట్లు కొలాబా పరిశోధనశాల రికార్డు చేసింది.

బెర్లిన్‌లో భారత బొమ్మల ప్రదర్శన

జర్మన్ పౌరుల ఆసక్తి

న్యూఢిల్లీ, జనవరి 6

భారత-తూర్పుజర్మనీ స్నేహ సంస్థ సహకారంతో జర్మన్ ఆగ్నేయాసియా సొసైటీ, తూర్పుజర్మనీ రాజధానిలో బొమ్మల ప్రదర్శన ఏర్పాటు చేసింది.

ఇందులో భారత పురాణేతిహాసాలకు, సంబంధించిన దృశ్యాలను ప్రదర్శిస్తున్నారు.

ఈ ప్రదర్శనకు అధ్యక్షత వహించిన శ్రీమతి సుశీలారాజపీటర్ ప్రదర్శనశాల ప్రారంభోత్సవంలో ఉన్నారు.

తూర్పుజర్మన్ పౌరులు ఈప్రదర్శన పట్ల బాల ఆసక్తి కనపరచినట్లు శ్రీమతి పటేల్ తెలియజేశారు.

జనవరికి పూర్వం మాక్డిబ్గ్‌లో ఉన్న ప్రదర్శనను తిలకించేందుకు 16,000 బెర్లిన్ వాసులు వచ్చారు.

ఢిల్లీలోని ప్రముఖ ట్రావెల్ ఏజన్సీ

ఆర్థిక శాఖ దాడి

న్యూఢిల్లీ, జనవరి 5

ఢిల్లీలోని ఒక ప్రముఖ ట్రావెల్ ఏజంటు మేనేజింగ్ డైరెక్టరు యొక్క కార్యాలయం ఏరా నివాసంలోనూ ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టరేట్ సిబ్బంది దాడులు జరిపి 10 లక్షల రూపాయల విదేశీ మారకంకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లను వశపరచుకొన్నారు. నిన్న ఉదయం ప్రారంభమైన దాడులు నేటి రాత్రివరకూ కొనసాగినవి. ఏరియా మానేజరు నివాసంకూడా శోధించబడింది. ఢిల్లీలోని ఒక ప్రముఖ హోటలు కూడా శోధించడం జరిగింది. ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.

సాంఘిక మార్పుకు నిస్వార్థ కాంగ్రెస్ కార్యకర్తల దళం

బ్రహ్మానందరెడ్డి సూచన

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 6

దేశంలో సాంఘిక మార్పు పథకాన్ని అమలులో పెట్టేందుకు "నిస్వార్థపరులైన కాంగ్రెస్ కార్యకర్తల దళాన్ని ఏర్పరచాలని 71 వ కాంగ్రెస్ సమావేశ సందర్భంలో విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూచించారు.

పారిశ్రామికవాడల్లో కేవలం పథకాలు చేయడం, వని అమలు జరుగక పోవడం వల్ల తన ఆదాయాన్ని వ్యక్తం చేశారు. వాడ్డీ కార్యకర్తలకు రాజకీయ విద్య గరపడాన్ని పస్తావించ గూడదన్నారు.

నెహ్రూ సదస్సు

ఆంధ్ర కాంగ్రెస్ నెహ్రూ సదస్సును ఈనెల 8 వ తేదీన ఇక్కడ జరుపుతారు. ఈ సదస్సుకు కేంద్ర స్టీలు మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ అధ్యక్షత వహిస్తారు. సదస్సులో ప్రముఖులు జగజీవన్‌రామ్ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, చెన్నారెడ్డి, శ్రీమతి ఇందిరా గాంధీ పాల్గొంటారని భావిస్తున్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలు

71 వ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో ఇక్కడ మొదటి రోజు 2½ గంటల సమయంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు, హంసీ, ఉరూ భజగీతాలు, తెలుగు జానపద గేయాలు, రాజస్థాన్, మరాఠీ గీతాలు ఆలాపిస్తారు.

9 వ తేదీన మాథురీ, కన్నడ, మళయాళం నాగా, అస్సామీ, తమిళ, బెంగాలీ, బీహార్, గుజరాత్ నృత్య ప్రదర్శనలు ఉంటాయి.

మూడవరోజు సింధీ, పంజాబీ, కశ్మీరీ బాణలతోపాటు మిస్ యామినీ కృష్ణమూర్తి కూచిపూడి నృత్యం ప్రధానంగా ఏర్పాటు చేస్తారు. ప్రదర్శనలన్నీ ప్రతిరోజు సాయంత్రం 8 గంటల తరువాత లాల్ బహదూర్ నగర్‌లోని కమిటీ మైదాన్‌లో జరుగుతాయి.

సావనీర్ విడుదల

71 వ కాంగ్రెస్ మహాసభ ఆహ్వాన సంఘం ఈ సందర్భంలో ఒక సావనీర్‌ను విడుదల చేస్తుంది. ఇందులో 15 భారత భాషలకు చెందిన పద్యాలు వుంటాయి. దక్షిణభారత భాషల పద్యాలకు హిందీ అనువాదాలు, ఇంగ్లీషు వ్యాఖ్యలు ఉంటాయి.

ఈ సంవత్సరపు ప్రసంగ ప్రమాణ వ్యక్తిగా గుండె మార్పిడి శస్త్ర చికిత్సపితా డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్ పేరును ఒక పారిస్ సంస్థ సూచించింది.

జనవరి 24 న ఆసియా దేశాల కార్మిక మహాసభ

న్యూఢిల్లీ, జనవరి 6

జనవరి 24 న ఇక్కడ ప్రారంభం కానున్న ప్రథమ ఆసియా దేశాల కార్మిక సంఘాల ఆర్థిక మహాసభను ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభిస్తారు.

కార్మికసంఘాల దృక్పథంనుండి ఆసియా ఆర్థిక, వాణిజ్య అభివృద్ధి ఎలా జరిగితే బాగుంటుందో గురించి ఈ మహాసభ చర్చిస్తుంది. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ, వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్, పెట్రోలు, రసాయనాల మంత్రి శ్రీ అశోక్ మెహతాలు ఈ మహాసభలో పాల్గొంటారు. ఈ మహాసభ 3 రోజుల పాటు జరుగుతుంది.

సోషలిస్టుదేశాలు మినహా 14 ఆసియా దేశాలనుండి కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు.

ఉక్కుతో చేసిన మడత కుర్చీలు, బల్లలు మున్నగు సామగ్రి

CROMELITE

అచ్చే హామీ
- మేలిరకం ముడిపదార్థాలు.
- నిపుణుల పనితనం.
- బహు గట్టి, మన్నిక ఎక్కువ
- తుప్పు పట్టకుండా బాండ్ రైజ్డ్ చేయబడింది.
- అందమైన రంగుపూత.
- అన్నింటికి మించి తక్కువ ధర



NAS-3694 Tel

తయారీదారులు: క్రోమ్‌లైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా



శ్రీ రామా కార్పొరేషన్
కోటగుమ్మం, రాజమండ్రి
బ్రాంచీలు: విజయవాడ, హైదరాబాద్

రేడియో

మంగళవారం జనవరి 9
శక 1889 * పుష్య 19

విజయవాడ

357.1 మీ. (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి. 6.50 బడాదుధరలు: 6.55 విరాళ సంగీతం: 7.00 తె. వా: 7.15 శ్రీరంగం గోపాలరత్నం - గాత్రం: 7.45 సంగీత శిక్షణ - జూనియర్లకు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి స్త్రీలకార్యక్రమం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం (భాగవతమునుండి): 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతము: 7.00 తె. వా: 7.15 వంటవారలు: 7.45 హైదరాబాదు: 8.00 లలిత సంగీతం - ఎమ్. వి. నాగరాజు: 8.15 ప్రసంగం: 8.30 ఢిల్లీ నుండి రిలే: 8.40 ప్రాదేశిక సుగమ సంగీతం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 భక్త రామదాసు - హరికథ - దర్భా వెంకటశాస్త్రి: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం-మంగళ ధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 వి. రిలే: 7.45 సూక్తిముక్తావళి: 7.50 బడాదుధరలు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వి. రిలే: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం (భాగవతమునుండి): 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతము: 7.00 తె. వా: 7.15 వంటవారలు: 7.45 హైదరాబాదు: 8.00 లలిత సంగీతం - ఎమ్. వి. నాగరాజు: 8.15 ప్రసంగం: 8.30 ఢిల్లీ నుండి రిలే: 8.40 ప్రాదేశిక సుగమ సంగీతం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 భక్త రామదాసు - హరికథ - దర్భా వెంకటశాస్త్రి: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 వి. రిలే: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 (హైదరాబాద్ - కడపటి మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా 7.15 వెలుగుబాటు: 7.30 నవభారత నిర్మాణము - మూలసూత్రాలు. అంతర్జాతీయ వ్రతాలు - ప్రసంగం: 7.40 విరామసంగీతం: 7.45 రేడియో వార్తావాహిని: 8.00 పిడుకోరిన పాటలు: 8.30 న్యూస్ రీల్: 8.40 లయవిన్యాసం - షేక్ దావూద్: తబ్లా దండమూడి రామమోహనరావు: మృదంగం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 వి. రిలే: 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసైకిళ్లు)

సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.55 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసైకిళ్లు)

సా॥ 5.55 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ. (1060 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 2.00 సిద్ధేశ్వరీదేవి: 2.10 తె. వా: 2.20 లాల్‌గుడి - తబ్లా 2.30 స్త్రీల కార్యక్రమము - హిందీ: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 మరాఠీ శ్రోతలకు: 8.30 అవధాన్ హౌస్సేన్, అబ్దుల్ హమీద్ - తుమ్రీ యుగళం: 9.00 చిత్ర వథీ: 9.15 తె. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతం-జరి ఇస్లామియ పాడల్‌గళ్: 7.30 జి. ఎన్. బాల సుబ్రమణ్యం: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 - ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

సా॥ 5.30 నుండి 6.05 వరకు

60.98 మీటర్లపై గూడా

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయతెలుగుగీతాలు: 6.30 యువతరానికి - నేటి ప్రపాస్వాస్థ్యములో యువకుల బాధ్యత - దర్శ: 6.45 ఎల్. సంగీతం: 7.00 తె. వా: 7.15 సంగీత సంజరి. 7.30 చిత్రగానం: 8.00 దమయంతి బ్రదర్స్ - గాత్రం: 8.30 న్యూస్ రీల్: 8.45 జానపద గేయాలు: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - సమాప్తి.

వర్ధమానదేశాల ఆర్థికాభివృద్ధికై నూతన పథకం

ఐరాస మహాసభలో చర్చించబడే సూచన

న్యూఢిల్లీ, జనవరి 6

పూర్తి మారకం రూపంలో చెల్లించాల్సిన విదేశ రుణాలను చెల్లించడానికి గడువును 20 సంవత్సరాలు పెంచాలని ఢిల్లీలో వచ్చే నెల జరగబోయే ఐరాస మహాసభలో భారత్ తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలు వత్తిడి తేగలవని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

దీర్ఘకాలిక సహాయకరణ ఒప్పందాలు అధికతరమైనపుడు అభివృద్ధి పథకాలు దెబ్బతినకుండా ఒప్పందాలను సవరించాలని వారు వాదిస్తారు.

ఈ పథకం ప్రకారం ఆయా ప్రాంతీయ అభివృద్ధి బ్యాంకులలో విదేశీ రుణాలు స్థానిక మారకం రూపంలో డిపాజిట్ చేయబడతాయి ఆ ప్రాంతీయ బ్యాంకులు ఆ ధనాన్ని ఆ ప్రాంతంలో అభివృద్ధి అవసరాలకై జరిగే దిగుమతులకై ఆ 20 సంవత్సరాలలోను వినియోగిస్తాయి.

ఈ పథకం నాలుగు హామీలపై ఆధారపడి వున్నది.

ఈ పథకం మూలంగా అభివృద్ధి పొందుతున్న దేశాలలో ఉత్పత్తి అభివృద్ధి చెంది ప్రస్తుత విదేశమారక చెలింపు స్థాయి పెరుగగావుంది. తద్వారా రుణాలను 20ఏళ్ళలో ధనరూపంలో చెల్లించడం సాధ్యపడుతుంది.

మహాసభ ప్రపంచ బ్యాంకు తయారు చేసిన ఒక నమూనాలో ఆర్థిక పథకాన్ని పరిశీలిస్తుంది.

ఈ పథకం అనుకోకుండా ఎగుమతులలో దెబ్బతిన్న అభివృద్ధి పొందుతున్న దేశాలను సహాయంచేసే విధంగా ఏర్పరచబడుతుంది. అనుకోకుండా దిగుమతులు పెరగటాన్నికూడా పథకంలో చేర్చాలని భారత్ కోరుతుందని తెలుస్తోంది.

ఒక ప్రణాళికా కాలంలో అనుకోకుండా ఒప్పందపు ఎగుమతుల నిజపు ధరలు తగ్గిపోవడం వంటివి జరిగిన సందర్భాలలో ఆ దేశాలకు సహాయం చేసేందుకు ఈ ప్రాణాళిక నిర్దేశింపబడింది. ఇందుకై ఏటా 30 నుండి 40 కోట్ల డాలర్లు అవసరమౌతాయని బ్యాంకు అంచనావేసింది. ఆ విధంగా ఇచ్చిన రుణాల మూలంగా ఆ దేశంయొక్క ఆర్థిక వ్యవస్థ మెరుగయే అవకాశం ఉన్నది.



సర్వజనీ ఫాస్‌ఫేట్‌లు రెండును 20 శాతము యుండి, ఎక్కువ పంటలకు 'సుఫల' సరియైన ఎరువు

'సుఫల' లక్షణములు

సర్వజని 20 శాతము-ఇందులో 48 శాతము సర్వజని వైట్రేట్‌రూపములో కయారీగా యుండుటవలన మొదటి పెంపు త్వరగా యుండును.

ఇందులో 52 శాతము సర్వజని అమోనికల్ రూపములో యుండుటవలన సరియైన పెంపుదలకు సహాయకారి యగును.

ఫాస్‌ఫేట్ 20 శాతము-ఇందులో 25 శాతము నీటిలో కరిగి మొక్కల ప్రథమ పెంపుదలకు వెంటనే దొరుకును. ఇందులో 75 శాతము సిట్రేట్‌లో కరిగే రూపములో యుండి మొక్కలకు ఎక్కువ కాలము దొరుకును. మొక్కలు బాగా పెరుగుటకు, పంటలు బాగా పండుటకు సహాయపడును. దీని వలన భూమి ఎక్కువ సారవంతమగును.

ఇతర న్యూట్రీయంట్ లక్షణములు

1. గంధకము సల్ఫర్ టైఆక్సైడ్‌గా 1% మించి
2. మెగ్నీషియము మెగ్నీషియమ్ ఆక్సైడ్‌గా 1.75% దాదాపు
3. కాల్షియమ్ కాల్షియమ్ ఆక్సైడ్‌గా దాదాపు 14%.



'సుఫల' వాడుటకు 7 మంచి కారణములు

- ప్రతి మాత్ర మొక్కకు సరియైన ఆహారము. ఎరువుల మాత్రలు భూమియంతటా, తేలికగా కలసిపోవుటవలన, పంటలు సులక్షణముగాను, విరివిగాను పండును.
- 'సుఫల' పొడి మాత్రలు భూమిలో చల్లుటకు తేలిక.
- రవాణా సమయములందును, గాలిసంలనను, వాడు నపుడుగాని ఎట్టి నష్టములు యుండవు.
- 'సుఫల'లాంటి ఎరువులు, నకిలీగా తయారుచేయుట దుర్లభము
- 'సుఫల' మాత్రలు నిలువచేసినపుడు గెడ్డ కట్టకుండా, పైన పూత పేసి యున్నవి.
- 'సుఫల' మొత్తముమీద అన్ని రకముల భూములకు, అన్ని పంటలకు గుణమిచ్చును.
- 'సుఫల' ఎపుడును పొలంలో పొర లోపల వేసియున్న గోపీ సంచులలోనే నప్లయ్ చేయబడును.

సలహాలకు, వివరములకు ఏరియా మేనేజర్,
ట్రాంబే యూనిట్
సుఫలా ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ఏరియా ఆఫీసు 6-10-173 పరేహ మైదాన్ రోడ్, హైదరాబాద్ టెలిఫోన్: 37016



Ac/64/

KIRON ADS

ఆంధ్రప్రదేశ్ విశాల సమితి తరపు ఎడిటర్ (ఇంచార్జి), అండ్ పబ్